www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 38 మంగళవారం, నవంబర్ 04, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# దూసుకొచ్చిన మృత్యువు

## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్ -ప్రమాదంలో 24 మంది మృతి

**పులువురికి తీవ్ర గాయాలు**

**క్షతగాత్రులు ఆస్పత్రికి తరలింపు**

**మృతుల సంఖ్య పెరిగే అవకాశం**



**రంగారెడ్డి,నవంబర్ 03:** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమా దంలో 24 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రం గా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహా వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 మిగతా2లో...



## రాజకీయ దురుద్దేశంతోనే

# ఎస్ఎల్‌బిసి పడవు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్
- కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన

**నాగర్‌కర్నూల్,నవంబర్3:** రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని మిగతా2లో...

## పేదలపై బుల్‌డోజర్లు

# అడ్డుకుందాం

**కారు, బుల్డోజర్‌కు మధ్యపోటీ**

**జూబ్లీహిల్స్‌లో సునీతను గెలిపించాలి**

**రేవంత్ హయాంలో అన్నీ లూటిఫికేషన్‌లే**

**బోరబండ రోడ్‌షోలో కెటిఆర్ విమర్శ**



**హైదరాబాద్,నవంబరు3:** పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే సునీతమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. కారు, బుల్డోజర్లు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. మిగతా2లో...



## ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

**- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**

**రంగారెడ్డి, నవంబర్ 03:** చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి మిగతా2లో...

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

### - జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు



**హైదరాబాద్,నవంబరు 3:** జూబ్లీ హిల్స్ బైపోల్‌లో కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్‌లతో మంత్రి వివేక్, అజారుద్దీన్ , కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్ లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దుతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం సంతోషంగా మిగతా2లో...

## రాష్ట్రపతి, ప్రధాని మోడీ

# సంతాపం

**మృతుల కుటుంబాలకు 2లక్షల సాయం ప్రకటన**



**న్యూఢిల్లీ, నవంబర్ 03:** తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## శీతాకాలం అతిథులకు

# పులికాట్ ఆహ్వానం

**● ఫ్లెమింగో పక్షుల రాకపై పవన్ పోస్ట్**

**● ఫ్లెమింగోల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం**



**అమరావతి,నవంబర్ 03:** పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు, ఫ్లెమింగోలు అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటా యని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట ఘనంగా వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది పక్షి ప్రేమికులు హాజరవడం ఫ్లెమింగోలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ముద్దుగా రాజహం స అని పిలుచుకునే ఫ్లెమిం గోలు జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తా యన్నారు. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో మిగతా2లో...

## చేవెళ్ల ప్రమాదంలో

# ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

- అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది
- స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్,నవంబరు3:** చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవు తుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు మిగతా2లో...

# దూసుకొచ్చిన మృత్యువు

(మొదటి పేజీ తరువాయి)

నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

# సైబర్ నేరాల పట్ల సుప్రీంకోర్టు ఆందోళన

### బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం దారుణం

### డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిందే

**న్యూఢిల్లీ, నవంబర్ 03:** డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్ వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులు పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి .. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హోంశాఖ, సీబీఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్లు వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై నవంబర్ 10వ తేదీ మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్లు ఆఫ్‌షోర్



లొకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీబీఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఓ మహిళ సీజేఐ బీఆర్ గవాయ్‌కి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును వాదిస్తున్నారు. తప్పుడు కోర్టు ఆదేశాలను చూపిస్తూ నేరగాళ్లు ఫ్రాడ్‌కు పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఆ వృద్ధ మహిళ నుంచి నేరగాళు కోటికిపైగా లూటీ చేశారు. సీబీఐ, ఈడీ, జుడిషియల్ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్‌తో బెదిరించారని ఆమె పేర్కొన్నది. అంబాలాలో ఈ ఘటనపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్‌ఎల్‌బిసి పడవు

(మొదటి పేజీ తరువాయి)

హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్-ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ బోరబండలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్పార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్‌ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింద ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైడ్రా బాధితుల బాధను చూస్తే ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు వస్తాయన్నారు. హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిందని కేటీఆర్ అన్నారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ప్రతి పేద వాడికి మేం అండగా నిలబడతాం.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని స్పష్టం చేశారు. సునీతమ్మకు అండగా నేనున్నా.. కేసీఆర్ ఉన్నారు.. పక్కనే తెలంగాణ భవన్ ఉందని తెలిపారు. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ వద్దకు వస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వాళ్లు భయపెడితే.. మేం వచ్చి వాళ్ల సంగతి తేలుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక్కరిని కూడా మోసం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టలేదని అన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండే÷-లళ్లైంది.. ఇంకా అమలు కావట్లేదని తెలిపారు. స్కూటీలు రాలేదు.. ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. రూ.4వేలు పెన్షన్ రాలేదు.. ఏ ఒక్క హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తేనే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే పేదల ఇళ్లు కూలగొట్టారు.. మహిళలను మోసం చేశారని.. హైదరాబాద్‌ను బర్‌బాద్ చేశాడు.. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేశారు.. ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న తెలంగాణను లాస్ట్ ప్లేస్‌కు దిగజార్చారని అన్నారు. రైతులను, కౌలు రైతులను, రైతు కూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీకి పంపేందుకు పైసలు ఉన్నాయి కానీ.. పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ.100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని అన్నారు.

# ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ వారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# శీతాకాలం అతిథులకు పులికాట్ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు... ఏపీ ఆతిథ్యం నచ్చిందో ఏమో ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయని అన్నారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొంథా తుఫానుకు ముందు నుంచే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని పవన్ అన్నారు. పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా అటవీ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టామన్నారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశర చేశామని తెలిపారు. పులికాట్‌ను ఫ్లెమింగోల శాశ్వత నివాస స్థావరంగా మార్చేందుకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్ ను మంత్రిని చేశామని..ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్ లను చేశాం.. జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి అజారుద్దీన్. తెలంగాణ కోసం గొప్ప పోరాటం చేశారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన తనకు చాలా మంది మద్దతుగా నిలిచారని.. ఇప్పుడు నవీన్ యాదవ్ మద్దతిచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేయని పని కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు కోదండరాం. ఎన్నికల తరువాత కూడా కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో జన సమితి నాయకులు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు కోదండరాం.

# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎలాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

- తేమ పేరుతో మోసం చేస్తున్నారు
- జిల్లా పర్యటనలో కవిత విమర్శలు

**ఆదిలాబాద్,నవంబర్3:** రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.



సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు.మాట్లాడుతూ ..ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయ కులు ఘన స్వాగతం పలికారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన విదేశీయులు





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 03( పీపుల్స్ న్యూస్ )( రామప్ప )** :వెకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామం లో గల రామప్ప దేవాలయం ను సోమ వారం జపాన్ దేశానికి చెందిన మాకోతో, రోమనియా దేశానికి చెందిన బేట్రిస్ భజేనర్ సందర్శించారు. ఈ సందర్బంగా ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు తీర్థప్రసాదాలు అంద జేశారు. ఆలయ చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యత ను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు.

# భక్తులకు అన్ని సౌకర్యాలు

**బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి**

**ప్రముఖ పుణ్యక్షేత్రం బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జాతరకు విచ్చేసే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు**

**జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి ప్రకటించారు.**



**రేగొండ ప్రతినిధి నవంబర్ 03 (పీపుల్స్ న్యూస్):** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులను సిద్ధం చేసినట్లు తెలిపారు.ఎమ్మెల్యే చొరవతో రూ. 7 కోట్లతో అభివృద్ధి పనులుఈ సందర్భంగా చైర్మన్ గంగుల రమణారెడ్డి మాట్లాడుతూ, జాతర అభివృద్ధి కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కృషితో సుమారు రూ. 7 కోట్లతో ఆలయ ప్రాంగణం లో, జాతర పరిసర ప్రాంతాల్లో అనేక ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఈ నిధులతో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, ఇతర వసతులు మెరుగుపడ్డాయని ఆయన వెల్లడించారు.ఐదు రోజుల బ్రహ్మోత్సవాలకు అన్ని వసతులు:ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి సందర్భంగా ఐదు రోజుల పాటు జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చైర్మన్ రమణారెడ్డి స్పష్టం చేశారు. భక్తులు ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునేందుకు వీలుగా క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేశామని ఆయన పేర్కొన్నారు.భక్తులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ గంగుల రమణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కామ్రేడ్ సిసి రెడ్డి 41 వ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ




**జవహర్ నగర్,నవంబర్:03:( పీపుల్స్ న్యూస్ )** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి పీఓడబ్ల్యూ(విముక్తి) ఎం.పుణ్యవతి అధ్యక్షతన జరిగిన కామ్రేడ్ సిపిరెడ్డి 41 వ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నగ్జల్ బరి, శ్రీకాకుళ పోరాటాల వెల్లువలో నేటి భారత విప్లవోద్యమానికి గోదావరిలోయ రైతాంగ ప్రతిఘటన పోరాటం మాత్రమే దిక్సుచికగా నిలిచిందని, నేడు అది ఇతర విప్లవ సంస్థల సిద్దాంతాలకు, ఆచరణకు ప్రత్యన్మాయ పంథాగా ముందుకు వచ్చిందని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) జాతీయ కన్వీనర్ షేక్ షావలి కొనియాడారు. ప్రతిఘటన పోరాట సిద్ధాంత నిర్మాత, ఆచరణవాది కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి లైన్ మాత్రమే నిలకడగా రాణించి, నేటి పరిస్థితులకు తగ్గట్టుగా ఎన్నో అనుభవాలను, గుణపాఠాలను భారత విప్లవకారులకు అందించిన పంథా మరొకటి లేదని పేర్కొన్నారు. 2025, నవంబర్-3, సోమవారం రోజున, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల మోహన్ రావు కాలనీలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ-విముక్తి) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ మెరుగు పుణ్యవతి అధ్యక్షతన నల్గొండ జిల్లా, నకిరేకల్ పట్టణంలో, నవంబర్-9 న జరిగే కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41 వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ షావలి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 30 వరకు సమసమాజ నిర్మాణంలో బాగంగా గ్రామగ్రామాన భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి పోరులో వందలాది మంది తమ ప్రాణాలు అర్పించిన అమరుల సంస్మరణ సభలు, సమావేశాలు మరియు సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి, కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో జరిగే సిపిరెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈపై కార్యక్రమంలో షేక్ షావలి, పుణ్యవతి తోపాటు పీఓడబ్ల్యూ(విముక్తి) రాష్ట్ర కన్వీనర్ పి.సునీత తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఫ్లాడ్ రిలీఫ్ కిడ్స్ బ్లాంకెట్స్ అందజేసిన, లయన్స్ ఇంటర్నేషనల్

**ఏజెన్సీ ప్రాంతాలలో సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం**

**లయన్స్ ఇంటర్నేషనల్ 320 డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య**







**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (పీపుల్స్ న్యూస్):**లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్,ఉమెన్ ఓరియంటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్లడ్ రిలీఫ్ సర్వీస్ ఆక్టివిటీ ద్వారా గత కొన్ని రోజులుగా అకాల వర్షాల వల్ల నష్టపోయిన నిరుపేద కుటుంబాలకు 13 రకాల వస్తువులతో కూడిన ఒక కిట్ దాదాపు 1500 విలువచేసే కిట్ బ్యాగును ఒక బ్లాంకెట్ను సుమారు 200 కుటుంబాలకు అందజేయబడినది చల్వాయి, గోవిందరావు పేట్, పస్రా ఇతర గ్రామాల ప్రజలకు సర్వీస్ ఆక్టివిటీ కింద ఈ యొక్క కిట్ బ్యాక్, బ్లాంకెట్ను లయన్స్ ఇంటర్నేషనల్ 320%ట% డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదుగా పంపిణీ చేయబడినది. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ ఎక్కడో చికాగో పట్టణంలో ప్రారంభమైన లయన్స్ సేవా సంస్థలు మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలియజేశారు.లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ అవసరార్థులను ఆదుకోవడంలో ముందుంటుందని అన్నారు. అకాల వర్షాల వరదల వల్ల ఇబ్బంది పడుతున్న పేద ప్రజలను ఎల్ సి ఐ ఎఫ్ ద్వారా ఈ నిత్యవసర సరుకుల కిట్ను, బ్లాంకెట్ను అందజేస్తున్నామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ డా.చంద్రశేఖర్ ఆర్య, ఎస్ వి డి జీ.పుట్ట హరికిషన్ రెడ్డి,జిల్లా కేబినెట్ సెక్రటరీ ఎల్ఎన్ రేణికుంట్ల ప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ఎన్.మార్గం ప్రభాకర్,అదనపు క్యాబినెట్ సెక్రటరీ లయన్ దండే ప్రవీణ్ కుమార్, ఆర్ సీ ఎం.పద్మజ,జడ్ సీ.రంగారావు,జడ్ సీ ఆర్.వనజ, వర్ధన్నపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు,లయన్ సునీల్, ములుగు లయన్స్ సభ్యులు,వర్డ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టిన రంగయ్యపల్లె వాసులు

**రేగొండ,నవంబర్3( పీపుల్స్ న్యూస్):**గ్రామాల్లోని వివిధ వర్గాలకు చెందిన ప్రజలను చల్లని చూపులతో దీవెనలను అందించే గ్రామ దేవత పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి గ్రామస్తులు వివిధ పార్టీ మాజీ ప్రజా ప్రతినిదులు ఒక్కటిగా గుడి నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. రేగొండ మండలం రంగయ్యపల్లె గ్రామంలో ఇటీవల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎండోమెంట్, ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో పోచమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో పోచమ్మ గుడి నిర్మాణ కాంట్రాక్టర్ దగ్గు కోటేశ్వరరావు ఆదేశాలతో సోదరుడు మాజీ సర్పంచ్ దగ్గు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బొజ్జం రవి ఆధ్వర్యంలో పోచమ్మ గుడి నిర్మాణానికి గ్రామస్తుల ఐక్యమత్యంతో మార్కింగ్ చేపట్టారు. పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి గ్రామస్తుల రు.2 లక్షల సహకారంతో ఎండోమెంట్ నిధులు రు 10 లక్షలు, ఎమ్మెల్యే సొంత నిధులు రు 10 లక్షల వ్యయంతో నూతన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పేర్కొన్నారు.గుడి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసి వారోత్సవం జరుపుకునేలా ఎప్పటికప్పుడు గ్రామ పుర ప్రముఖుల సహకారంతో నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నట్లు కాంట్రాక్టర్ కోటేశ్వరరావు సోదరుడు మాజీ సర్పంచ్ దగ్గు వెంకటేశ్వరరావు తెలిపారు. పోచమ్మ గుడి నిర్మాణ సహకారంలో వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు దగ్గు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బొజ్జం రవి,గౌడ సంఘం నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు మార్కింగ్ కార్యక్రమంలో పాల్గొనగా బండి రమేష్ గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్, కోముర్రాజు కొమురయ్య, సు దయ్య గౌడ్ పోరా ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి బగులోని వెంకటేశ్వరుని జాతర

**తిరుపతిని తలపించే**


**ఎత్తైన కొండలు,పచ్చని అడవి భక్తజన జాతర**

**తిరుమల'గిరి' లో వెలసిన ఏడుకొండల వెంకన్న.**

**రేగొండ,నవంబర1(పీపుల్స్ న్యూస్):**తిరుమల తిరుపతిని తలపించే ప్రదేశం,పచ్చని అడవులు,ప్రకృతి అందాలు,ఎత్తైన కొండలు, దట్టమైన అడవి ప్రాంతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులలోని కొండల్లో స్వయంభువుగా వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర మహోత్సవం నేటి ( 4 ) నుంచి 8వ తేదీ వరకు ఐదు రోజుల పాటు వైభవంగా జరగనుంది. ప్రతి యేటా నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండే కాక రాష్ట్ర నలుమూలల నుండి లక్షల సంఖ్యలో భక్తులు ఈ జాతరకు తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు.స్వామివారి విశిష్టతలు.శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి అనేక ప్రత్యేకతలతో భక్తుల ఆరాధ్యదైవంగా పూజలందుకుంటున్నారు.కోరిన కోరికలు తీర్చే వెంకన్నగా ప్రసిద్ధి.రోగాలను నయం చేస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తుల గుబులు (భయం) పోగొట్టి, ధైర్యాన్ని ఇచ్చే స్వామిగా ఇలవేల్పు అయ్యారు.స్వామివారు సతీసమేతంగా కొండపై ఉన్న గుహల్లో కొలువై ఉంటారు.ఈ కొండల్లో శైవం,వైష్ణవం కలగలిపి ఉంటాయి.భక్తులు మొదట కొండ కింద గుహలో ఉన్న శివాలయంలో పూజలు చేసిన తర్వాతే కొండపై వెంకన్న దర్శనానికి వెళ్తారు.గండ దీపం వెలిగిస్తే గండాలు పోతాయ్.లి బుగులోని జాతర ప్రధాన ఘట్టాల్లో కొండపై ఉన్న గండ దీపం ఒకటి.రాత్రి వేళ ఈ గండ దీపం మూడు కిలోమీటర్ల మేర దర్శనమిస్తుంది.ఈ దీపపు జ్వాల ఈ బ్రహ్మోత్సవాల అన్ని రోజులు అఖండంగా వెలుగుతూనే ఉంటుంది.భక్తులు ఈ గండ దీపం చేరాలంటే మిని సాహసమే చేయాల్సి ఉంటుంది. దట్టమైన అడవి,కొండల నడుమ ప్రయాణించి భక్తులు కొండపైకి చేరుకోవాల్సి ఉంటుంది.ఈ ప్రయాణంలో ఎంతో అందమైన ప్రకృతి, ఇరుకైన కొండలు, చిన్న చిన్న మార్గాలు, అడవి పక్షులు, అందాల రాతి గుహలు దాటి గండ దీపం కొండపైకి ఎక్కగానే ఆకాశాన్ని తాకామా అనేలా ఉంటుంది.అంతా ఎత్తు నుండి జాతర ప్రాంగణాన్ని చూస్తే కింద ఉన్న భక్తులు, రహదారులు చిన్న చిన్న చీమల దారల్ల కనిపిస్తాయి.ఈ పైన ఉన్న గండ దీపంలో నూనె పోసి దీపం వెలిగిస్తే భక్తులు కోరిన కోరికలు తీరి తమకు ఎదురయ్యే గండాలు పూర్తిగా తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.ఇలా మొక్కులు తీరిన భక్తులు వచ్చే యేడు స్వామివారికి తలనీలాలు సమర్పించి, పవిత్రమైన గుండంలో స్నానం చేసి వెళ్లడం ఇక్కడి ఆచారం.ప్రభ బండ్ల సందడి,స్తంభం చెట్టు ప్రత్యేకత.జాతరకు ప్రభ బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మొక్కులు మొక్కిన భక్తులు తిరుమలగిరి గ్రామం నుండి గడ్డితో తయారుచేసిన ఏనుగు బండ్లు ((ప్రభ బండ్లు),గుర్రపు వాహనాలు,ఏడెంత్రాల ఎడ్ల బండ్లను తీసుకొని డప్పు చప్పుళ్ళు, మంగళ వాయిద్యాలు, డీజే సౌండ్లు, కోలాటాల నడుమ ఊరేగింపుగా జాతరకు బయలుదేరుతారు. జాతరలో ఈ వాహనాలు ప్రతేక ఆకర్షణగా నిలుస్తాయి.ప్రాంగణంలోకి రాగానే తమ వాహనాలతో స్తంభం చెట్టు(ఇప్ప చెట్టు) చుట్టూ మూడు లేదా ఐదు ప్రదక్షిణలు చేస్తారు.అయితే ఆ స్తంభం చెట్టు చుట్టూ భక్తులు ప్రభ బండ్లతో పోటీ పడి తిరుగుతుంటారు. బాణా సంచాలు పేలుస్తూ డప్పు, చప్పుల్లతో నృత్యాలు చేస్తూ సందడి చేస్తారు.ఈ కార్యక్రమం భక్తులకు కనివిందును కలిగిస్తుంది. అనంతరం మొక్కుల ప్రకారం స్వామివారికి మేక పోతులను, గొర్రె పోతులను,కోళ్ళను బలిచ్చి మొక్కులు తీర్చుకుంటారు. స్థంభం చెట్టు ప్రత్యేకత.ఈ స్తంభం చెట్టు (ఇప్ప చెట్టు) జాతరలో ఎంతో ప్రత్యేకమైనది. భక్తులు జాతరకు ఎలా వచ్చినా ముందుగా ఈ స్తంభం చెట్టు చుట్టూ మూడు లేదా ఐదు ప్రదిక్షణలు చేస్తారు.అనంతరం కొబ్బరికాయలు కొట్టి ఆ చెట్టుకు గుమ్మడికాయలను దానంగా ఇస్తారు.అయితే ఈ స్తంభం చెట్టుపై ఉన్న తొర్రల్లో నాగుపాము ఉంటుందని ప్రతి కార్తీక పౌర్ణమికి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు దర్శనం ఇస్తుందని స్థానికులు చెబుతారు.అయితే ఆ నాగుపాము ఎవరికైతే దర్శనమిస్తుందో వారి జన్మ సార్థకం అయినట్టు భక్తులు నమ్ముతారు.ఆ నాగుపామును విష్ణుమూర్తి పాము(శేష నాగు)గా భావిస్తారు.ఆలయ చరిత్ర.బుగులోని వెంకటేశ్వర స్వామివారి చరిత్ర స్థానికంగా ప్రచారంలో ఉంది. పూర్వం తిరుమలగిరి శివారులోని ముక్కుడి గుడి గడ్డ వద్ద వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉండేది.అయితే లంబాడి జాతికి చెందిన గుగులోత్ అనే వ్యక్తి స్వామివారికి సేవలు చేస్తూ,తన జీవనోపాధిగా మేకలు కాస్తూ జీవించేవాడు.పూర్వ కాలంలో గ్రామాల్లో దంపుడు బియ్యం రోకల్లతో రాత్రిళ్ళు దంచేవారు.ఈ రోకలి సప్పుల్లకు(శబ్దాలకు) వేంకటేశ్వర స్వామి వారి నిద్రకు భంగం వాటిల్లిందని భావించిన స్వామివారు, సతీసమేతంగా కొద్ది దూరంలో ఉన్న కొండలపైకి స్వయంభువుగా వెళ్లారని ప్రతీతి.ఈ క్రమంలోనే మేకలను మేపడానికి వెళ్లిన గుగులోథ్ కు కొండలపై పెద్ద శబ్దం వినిపిస్తుంది.దీంతో తన మేకలన్ని మాయమవుతాయి.అప్పుడు గుగులోథ్ భయంతో తన ఇష్టదైవమైన వేంకటేశ్వర స్వామి వారిని వేడుకోగా మేకలన్ని ప్రత్యక్షమయ్యి యధావిధి స్థానాలకు వస్తాయి.అప్పుడు వెంకటేశ్వర స్వామి వారు ప్రత్యక్షమై ఈ కొండల్లో స్వయంభుగా వెలిసినట్టు చెబుతారని స్థానికుల నానుడి.దీంతో గుగులొథ్ భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చారని ఆ విధంగా ఈ ప్రదేశం అప్పటినుండి భక్తుల గుబులు పోగొట్టే బుగులు వెంకన్నగా ప్రసిద్ధి చెందిందని,తర్వాతి కాలాల్లో కోరిన కోరికలు తీర్చి, భక్తుల రోగాలను కూడా రూపుమాపే శ్రీ వెంకటేశ్వర స్వామి వారిగా విరాలజిల్లుతున్నాడని స్థానికుల ప్రగాఢ నమ్మకం








# బుగులోని జాతర బందోబస్తుపై డీఎస్పీ సమీక్ష

**శాంతి భద్రతలపై భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ప్రత్యేక దృష్టి**

**రేగొండ,నవంబర్ 3(పీపుల్స్ న్యూస్):** భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు ఎత్తయిన గుట్టలపై నేటి (మంగళవారం) బుగులోని జాతర బ్రహ్మోత్సవాల బందోబస్తు పై జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు జాతర బందోబస్తుపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రసిద్ధి చెందిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లను భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు సోమవారం జాతర ప్రహంగానాన్ని పర్యవేక్షించారు. స్థానిక సీఐ (సర్కిల్ ఇన్స్పెక్టర్) ఎస్సై లతో కలిసి ఆయన జాతర ప్రాంగణాన్ని సందర్శించారు. జాతర జరుగు కొండపైకి డి.ఎస్.పి సంపత్ రావు, గణపురం చిట్యాల సిఐలు, కరుణాకర్ రావు, మల్లేష్ , స్థానిక ఎస్సైలు రాజేష్, త్రీలోక్ నాథ్ రెడ్డి లతో వెళ్లి పరిశీలించి తగు సూచనలు చేశారు.భక్తులు అత్యధికంగా రద్దీ ఉండే కొండపైకి (స్వామివారి ఆలయానికి) డీఎస్పీ సంపత్ రావు అధికారులతో కలిసి ఎక్కారు. రద్దీ నియంత్రణ, భక్తుల భద్రత జాతరలో పాటించాల్సిన శాంతి భద్రతల చర్యలపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. జాతర బ్రహ్మోత్సవాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి సూచనలు చేస్తూ జాతర బందోబస్తు గురించి సీఐలతో ఇతర పోలీసు సిబ్బందితో డీఎస్పీ సంపత్ రావు చర్చించారు.భక్తులకు ఇబ్బం దులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ము ఖ్యంగా రద్దీ సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని తగు సూచన లు చేశారు. ప్రతి భక్తుడికి సురక్షితమైన దర్శనం కల్పించేందుకు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని డీఎస్పీ సంపత్ రావు ఆదేశించారు.భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్ని వేళలా భద్రత కల్పించేందుకు పోలీసులు సిద్ధంగా ఉండాలని, పోలీస్ సిబ్బందికి జాతర కమిటీ చైర్మన్తో పాటు డైరెక్టర్లు ఎప్పటికప్పుడు సహకారం అందిస్తూ ఉండాలని డిఎస్పి సూచించారు.





హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# ఆర్మీ రీసెర్చ్ కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని కబ్జాకు గురి కాకుండా కాపాడాలి

## బీజేపీ నేత ఆకుల సతీష్








**కుత్బుల్లాపూర్, నవంబర్ 03, (పీపుల్స్ న్యూస్) :** దుండిగల్ మండలంలోని కొంపల్లి గ్రామంలో గల సర్వే నెంబర్ 100 లోని ఆర్మీ రీసెర్చ్ కోసం కేటాయించిన 776 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా పెట్టిన వారిపై కేసు నమోదు చేసి కాపాడాలని బీజేపీ నేత ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 100, కొంపల్లి దుండిగల్ మండలం ఆర్మీకి చెందిన 776 ఎకరాల భూమిలో నుంచి తుర్కపల్లి గ్రామం సర్వేనెంబర్ 78 చూపిస్తూ 3.6 ఎకరాల ఆర్మీ ప్రభుత్వ భూమిని కబ్జా పెట్టిన ఎమ్మెల్యే వివేకానంద అనుచరుడు కిషన్ రావు లతో పాటు పలువురిపై తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేయాలన్నారు. సర్వే నెంబర్ 100, కొంపల్లి గ్రామం, దుండిగల్ మండలంలో ప్రభుత్వ భూమి 776 ఎకరాలు ఆర్మీ రీసెర్చ్ కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఈ సర్వే నెంబర్ నందు 776 ఎకరాల ఆర్మీ ప్రభుత్వ భూమి చుట్టూ సరైన ఫెన్సింగ్ లేకపోవడం వల్ల తుర్కపల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 78 కి చెందిన ఒక వ్యక్తి దగ్గర ఏజిపిఏ చేయించుకొని దాని ఆధారంగా స్థానిక టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద సహకారంతో వారి అనుచరులు కిషన్ రావు వారి కుమారులు దాదాపు 3.6 ఆర్మీ ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని దర్జాగా కాంపౌండ్ వాల్ నిర్మాణమే కాకుండా వెంచర్ని ప్లాట్లుగా చేసి బీటీ రోడ్లు , కరెంటు స్తంభాలతో దాదాపు 100 కోట్ల విలువైన స్థలాన్ని తమ స్వాధీనంలో ఉంచుకోవడం జరిగిందన్నారు. కొంపల్లి నుంచి మచ్చ బొల్లారం వెళ్లే మెయిన్ రోడ్ నానుకొని ఆర్మీకి చెందిన దాదాపు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆల్వాల్ మండల, తుర్కపల్లి గ్రామం సర్వేనెంబర్ 78 లో చూపిస్తూ దుండిగల్ మండలానికి చెందిన కొంపల్లి గ్రామంలో సర్వే నెంబరు 100 నందు ఆర్మీకి చెందిన ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని దర్జాగా జిహెచ్ఎంసి అనుమతులు లేకుండానే వెంచర్ , కాంపౌండ్ వాల్ నిర్మాణం, రోడ్లు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసుకున్న అల్వాల్ దుండిగల్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడానికి ముఖ్య కారణం టిఆర్ఎస్ ప్రభుత్వంలో మల్కాజిగిరి , కుత్బుల్లాపూర్ చెందిన ఇద్దరు ఎమ్మెల్యేల అండదండలే కారణమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆర్మీ అధికారులు చర్యలు తీసుకోకుండా అడ్డుకున్నట్టుగానే కనిపిస్తుందన్నారు. ఇప్పటివరకు వెంచర్లో అమ్మకాలు , నిర్మాణ పనులు మొదలు కాకపోవడానికి కారణం ఎవరైతే సర్వే నెంబరు 78 లో ఎజీపీఎ చేసిన వ్యక్తికి సరేనా డబ్బులు కిషన్ రావు కుమారులు చెల్లించకపోవడం ఒక కారణమైతే, ఆర్మీ అధికారుల నుంచి ఎన్వసి రాకపోవడం రెండవ కారణంగా కనిపిస్తుందన్నారు. తుర్కపల్లి సర్వేనెంబర్ 78 లో చూపిస్తూ కొంపల్లి గ్రామం సర్వేనెంబర్ 100 ఆర్మీకి చెందిన ప్రభుత్వ భూమి కబ్జాపై పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేసుకుని దర్జాగా అనుభవిస్తున్న కిషన్ రావు వారి కుమారులపై ఈ ఆక్రమణలకు సహకరించిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద గౌడ్,మర్రి రాజశేఖర్ రెడ్డి లపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమంగా కాంపౌండ్ వాల్, రోడ్లు, కరెంటు స్తంభాలు నిర్మాణాన్ని కూల్చివేయాలని , ప్రభుత్వ భూమి కబ్జా గురవుతున్న పట్టించుకోకుండా సహకరించిన దుండిగల్ ఎమ్మార్వో మతిన్ , ఆల్వాల్ ఎమ్మార్వో పై, జిహెచ్ఎంసి ఆల్వాల్ డిప్యూటీ కమిషనర్ పై శాఖ పరంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఆర్మీకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకులు ప్రభుత్వ భూములు చెరువులే కాకుండా దేశ రక్షణ చేసే ఆర్మీ భూములు కూడా ఆక్రమించిన వీరిని దేశద్రోహులుగా గుర్తించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, ఈశ్వర్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ లెవల్స్‌ను తగ్గించే ఆయుర్వేద చిట్కాలు, అద్భుతంగా..!!




డయాబెటిస్. ఈ సమస్య అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. యుక్త వయస్సులో ఉన్న వారు కూడా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అధికంగా బరువు, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. ఈ వ్యాధి వచ్చిన వారు క్రమం తప్పకుండా మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే సరైన జీవనశైలిని పాటించాలి. అయితే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి పలు ఆయుర్వేద చిట్కా లు పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు.ఆయుర్వేదంలోనూ షుగరు నియంత్రణు పలు చిట్కాలు ఉన్నాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు కాకరకాయను రోజూ తినాల్సి ఉంటుంది. షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయడంలో కాకరకాయ అద్భుతంగా పనిచేస్తుంది. తినాలంటే ఇబ్బందిగా అనిపిస్తే.. దీన్ని జ్యూస్ లేదా ట్యాబ్లెట్లు, పొడి రూపంలో తీసుకోవచ్చు. కాకరకాయ జ్యూస్ అయితే రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు 30 ఎంఎల్ మోతాదులో తాగాల్సి ఉంటుంది. కాకర కాయ ట్యాబ్లెట్లను ఆయుర్వేద వైద్యుల సూచన మేరకు రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు 1 లేదా 2 వేసుకోవచ్చు. లేదా కాకరకాయ పొడిని నీటిలో కలిపి కూగా తాగవచ్చు. ఇలా ఈ చిట్కాను పాటిస్తుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అలాగే వంటల్లో వాడే దాల్చిన చెక్కను తింటున్నా కూడా షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు.షుగర్‌ను తగ్గించడంలో మెంతులు కూడా బాగానే పనిచేస్తాయి. నిత్యం ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ మెంతుల పొడిని కలుపుకుని తాగితే డయాబెటిస్ తగ్గుతుంది. లేదా 1 టేబుల్ స్పూన్ మెంతులను రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయాన్నే వాటిని తినాలి. అనంతరం వాటిని నానబెట్టిన నీటిని తాగాలి. ఇలా రోజూ చేస్తున్నా కూడా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. పూటకు రెండు లేదా మూడు ఉసిరికాయలను అలాగే తినవచ్చు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## విద్యాశాఖపై సమీక్షించిన అదనపు కలెక్టర్ డాక్టర్ కి డాక్టర్. పి. శ్రీజ శ్రీజ





**ఖమ్మం : నవంబర్ 3 (పీపుల్స్ న్యూస్):**కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం విద్యా శాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉన్న విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, ఈ ప్రక్రియ నవంబర్ 7 నాటికి పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసి పరిశుభ్రత పాటించేలా చూడాలని అన్నారు. ప్రతి మండల పరిధిలో చెత్త, నిరుపయోగంగా ఉండే వస్తువుల డిస్పోజ్ సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.విద్యా శాఖ ప్రమాణాలలో ఖమ్మం జిల్లా బాగా రాణిస్తుందని, జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరం మేరకు కిచెన్ షెడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు నవంబర్ 7 నాటికి అందించాలని డిఆర్డిఏ ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆర్.బి.ఎస్.కే. ద్వారా పిల్లలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలకు ఎల్.పి.జి. గ్యాస్ కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి మండల పరిధిలో 5 శాతం ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందించే భోజనం నాణ్యతను పరిశీలించి నవంబర్ చివరి వరకు రిపోర్ట్ అందించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు సంబం ధించి నిధులు మంజూరైనప్పటికే 17 పనులు ఇంకా ఫీల్డ్ లెవల్ లో ప్రారంభం కాకపోవడానికి కారణాలను తెలుసుకొన్నారు. విద్యుత్ సరఫరా లేని 3 పాఠశాలలకు విద్యుత్ కనెక్షన్లు, 2 పాఠశాలలకు త్రాగునీటి సరఫరా, 7 పాఠశాలలకు గర్ల్స్ టాయిలెట్స్ , 76 బాయ్స్ టాయిలెట్స్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిప్యూటీ సీఈఓ నాగ పద్మజ, జ్యోతి బా పూలే ఆర్ సి ఓ, బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, డి.టి.డబ్ల్యు.ఓ. విజయలక్ష్మి,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలి

## జె.ఎన్.టీ.యూ.హెచ్ విద్యార్థి సంఘాలు





**కూకట్ పల్లి, నవంబర్ 3, (పీపుల్స్ న్యూస్ ) :** విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ దృష్టి ఆకర్షించడంలో గణనీయమైన పాత్ర పోషించిందని జె.ఎన్.టీ.యూ.హెచ్ విద్యార్థి సంఘాల నాయకులు అంబటి విశ్వజ్ఞ తేజ, ఎరవెల్లి జగన్, భాను ప్రకాష్ నాయక్‌లు అన్నారు. సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జె.ఎన్.టీ.యూ .హెచ్)లో యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అందుకోవడానికి ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు ఆలస్యంగా విడుదల అవ్వకపోవడం ద్వారా, ఈ విద్యార్థులు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో చదువు మానేసి, ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. మరింత విపరీత చర్య ఏమిటి అంటే, రీయింబర్స్‌మెంట్‌లు బకాయిలు రాకముందే ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు, ట్రాన్స్క్రిప్ట్‌లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. ఇది విద్యార్థుల భవిష్యత్తును మరింత కష్టతరం చేస్తోంది. ప్రభుత్వ కళాశాలల్లో చేరిన విద్యార్థులకు మరింత ప్రాధాన్యత ఇచ్చి, గ్రీన్ ఛానల్ మార్గంలో ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను అత్యవసరంగా విడుదల చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి, ఈ డిమాండ్‌లను స్వీకరించాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ల విషయంలో ఆలస్యం చెందకుండా, ప్రభుత్వ సంస్థల్లో చేరిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే విడుదల చేయాలి. ఇలా చేయకపోతే, రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలు, కళాశాలల విద్యార్థి సంఘాలను ఏకం చేసి, పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, ర్యాలీలు, రోడ్ బ్లాక్‌లు నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ పోరాటం విద్యార్థుల హక్కుల కోసం మాత్రమే కాకుండా, రాష్ట్రంలో సామాజిక న్యాయానికి, విద్యా సమానత్వానికి కట్టుబాటుగా మారుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరమ్ నాయకులు ఉడుగు శ్రవణ్, లోకేష్ దుర్గాపురం,అజయ్, జశ్వంత్, దుర్గాప్రసాద్, శ్రీను, తనూజ్, జయరాం సాగర్ జె.ఎన్.టీ.యూ.హెచ్ బంజారా విద్యార్థి సంఘం నాయకులు, స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు, ఇతర విద్యార్థి సంఘాల నాయకత్వంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్న సీఐ చంద్రబాబు




**రాచకొండ,క్రైమ్ బ్యూరో, నవంబర్ 03, (పీపుల్స్ న్యూస్ ) :** కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డు అందుకున్న యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు నగరి ని రాచకొండ సిపి జీ.సుధీర్ బాబు నేరేడ్మెట్ లో ని సిపి ఆఫీస్ నందు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులలో విశిష్ట సేవలు అందించినందుకు గాను యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్నారు. ఇందులో నాలుగు విభాగాలు ఉంటాయి. 1.స్పెషల్ ఆపరేషన్స్, 2.ఇన్వెస్టిగేషన్, 3.ఇంటలిజెన్స్, 4.ఫోరెన్సిక్ సైన్స్ లలో అద్భుత ప్రతిభ కనబరిచిన వారికి మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ హోమ్ అఫైర్స్ వారు, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ 'కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్' అవార్డ్స్ ప్రకటించారన్నారు. గతంలో ఈ నాలుగు విభాగాలకు నాలుగు వేర్వేరు అవార్డులు 1.స్పెషల్ ఆపరేషన్ మెడల్, 2.యూనియన్ మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్, 3.అసాధారణ ఆసూచన కుశలత పథక్, 4.యూనియన్ మినిస్టర్ అవార్డ్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ ఇన్ ఫోరెన్సిక్ సైన్స్, పేర్లతో ఉండగా, ఫిబ్రవరి-2024 లో నాలుగు అవార్డులను కలిపి ఒకే అవార్డ్ పేరిట ఇవ్వాలని నిర్ణయించినారు. ఈ సంవత్సరం తమ విధి నిర్వహణలో అత్యంత సమర్థతతో డ్యూటి చేసిన ఐజీ స్థాయి అధికారి నుండి కానిస్టేబుల్ స్థాయి అధికారి వరకు మొత్తం 1466 మంది పోలీసు అధికారులకు భారత ప్రభుత్వం ఈ అవార్డ్ ప్రకటించినది. ఇందులో పహల్గామ్ ఉగ్ర దాడికి తెగబడిన ఉగ్రవాదులను ఏరివేయడానికి భారత సైన్యం, భద్రతా దళాలు, జమ్మూ పోలీసులు సంయుక్తంగా చేపట్టి విజయం సాధించిన 'ఆపరేషన్ మహాదేవ్' లో పాలుపంచుకున్న కాశ్మీర్ రేంజ్ ఐజీ వి.కె.బిర్డీ, శ్రీనగర్ సీనియర్ ఎస్పీ జీ.వీ.సందీప్ చక్రవర్తి లతో సహా 19 మంది జమ్మూకాశ్మీర్ పోలీసులు ఈ అవార్డ్ గ్రహీతలలో ఉన్నారు.తెలంగాణా రాష్ట్రం నుండి ఎంపికైన అధికారులు ఇన్స్పెక్టర్లు:1.చంద్రబాబు నగరి, భువనగిరి రూరల్ సిఐ, రాచకొండ, ఉపేందర్ రావు జాల, ఇన్స్పెక్టర్, సైబరాబాద్, తిరుపతి వాసాల, ఇన్స్పెక్టర్, సిఐ సెల్, వారు నేర పరిశోధనలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎన్నికైనారు.అదేవిధంగా స్పెషల్ ఆపరేష న్ విభాగంలో సిఐ సెల్ కు చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు 1.ఏ.లక్ష్మణ్ రావు, 2.జి.జాకబ్ లు ఈ అవార్డుకు ఎన్నికైనారు.

# నష్ట పోయిన రైతులకు యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలి





## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్

**వనపర్తి, నవంబర్ 03, (పీపుల్స్ న్యూస్ ) :** ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరి రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, ఎకరాకు రూ. 50వేల సహాయం యుద్ధ ప్రాతిపదికన అందించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ డిమాండ్ చేశారు. పానగల్ మండలం పానగల్, కేతేపల్లి లెల్లరాల్లపల్లి, చిక్కేపల్లి, వెంగలాయిపల్లి లలో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. తుఫాన్ కు కోతకు వచ్చిన వరిచేలు పొలాల్లో చాపలా పడిపోయాయని నీళ్లు నిలిచి మొలకలు వస్తున్నయ్ అన్నారు. ఇంకా కోతకు దాని చేలు కూడా పడిపోయాయని నీళ్లలో తడిసి గింజ పడకుండా పోయే పరిస్థితి ఉందన్నారు. ఎకరాకు రూ.70 వేల విలువగల ధాన్యం పండేదని పెట్టుబడి రూ. 40 వేలు పోను 30000 లాభం వచ్చేదని పంట నీటి పాలు కావడంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కనీసం 50,000 పరిహారం ఇస్తేనే కొంత ఊరట లభిస్తుందన్నారు. రోహిణి కార్తెలో నాట్లు వేసిన వరిచేలు కోస్తున్నారని గ్రామాల్లో దాన్యం పోసుకునేందుకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో సాగు కానీ భూమి రైతులను అడిగి ఆ పొలాల్లో ధాన్యం పోసుకొని ఆరబెట్టుకునే వారని ఈసారి పూర్తిగా కావడంతో ధాన్యం ఆరబోసుకునేందుకు ఫలాలు దొరకక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో శాశ్వతంగా కొనుగోలు కేంద్రాలకు స్థలాలను కేటాయించాలన్నారు. టెంట్లు, తార్పలిండ్లు, ఖాళీ సంచులు, వేయింగ్ మిషన్లు, ట్రాన్స్పోర్టేషన్ వసతులతో కేంద్రాలు తెరవాలన్నారు. గత ఏడాది వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కేంద్రాల్లో హమాలీ చార్జీలను రైతుల నుంచి వసూలు చేస్తున్నారని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. రబీలో కొన్న ధాన్యానికి ఇంతవరకు క్వింటాలకు రూ. 500 బోనస్ ఇవ్వలేదని , ఖరీఫ్ లో కొనే ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఒకేసారి చెల్లించాలన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోకుంటే రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జే రమేష్, మండల కార్యదర్శి దంగు కుర్మయ్య, మాజీ ఉప సర్పంచ్ బాలస్వామి, మాజీ వార్డు సభ్యుడు పెంటయ్య రైతులు పాల్గొన్నారు.

# జగన్‌కు పట్టాభి సవాల్ ఏ విషయంలో అంటే



**చిత్తూరు, నవంబర్ 3:** మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి ఫైర్ అయ్యారు. వైసీపీ నుంచి జోగి రమేష్‌ను సస్పెండ్ చేయగలవా అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. మొలకలచెరువు మద్యం కేసులో టీడీపీకి చెందిన జయచంద్రారెడ్డిపై ఆరోపణ వచ్చిన వెంటనే అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని గుర్తుచేశారు. టీడీపీకి, వైసీపీకి మధ్య ఉన్న వ్యత్యాసం ఇది అని అన్నారు. అన్ని ఆధారాలతోనే జోగి రమేష్‌ను నకిలీ మద్యం కేసులో అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. వైసీపీ నకిలీ మద్యం వివాదాన్ని పక్కదారి పట్టించేందుకు ఏదో ఒక రకమైన కొత్త గ్రామాలకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తెరలేపుతున్నారని ఆయన ఆరోపించారు.నకిలీ మద్యం వ్యవహారంలో వైసీపీ కోట్ల రూపాయలు దండుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. అద్దేపల్లి సోదరులతో జోగి రమేష్ మాట్లాడిన ఫోన్ సంభాషణలు వాట్సాప్ చాటింగ్‌లు నిజం కావా అంటూ నిలదీశారు. విదేశాల్లో నడిపిన నకిలీ మద్యం వ్యవహారాన్ని ఏపీలోనూ ఇక్కడ వారికి ట్రైనింగ్ ఇచ్చి నకిలీ మద్యం తయారు చేయడం నిజం కాదా అని అడిగారు. జగన్మోహన్ రెడ్డి సొంత కుటుంబం కమీషనల్లోని నకిలీ మద్యం వ్యవహారం మొత్తం కూడా సాగింది నిజం కాదా అంటూ జగన్‌మోహన్ రెడ్డిపై పట్టాభి ప్రశ్నల వర్షం కురిపించారు.

# జోగి రమేష్ కుటుంబసభ్యులు, అనుచరులపై కేసు నమోదు



**విజయవాడ, నవంబర్ 3:** మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబసభ్యులు, అనుచరులపై కేసు నమోదు అయ్యింది. (ఆదివారం) విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో జోగి అనుచరులు హడావుడి చేసిన విషయం తెలిసిందే. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు ప్రభుత్వాస్పత్రి అద్దాలను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో విజయవాడ మాచవరం పోలీస్‌స్టేషన్‌లో జోగి కుటుంబసభ్యులు, అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. జోగి రమేష్ కుటుంబసభ్యులపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం కేసు నమోదు అయ్యింది.కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌తో పాటు ఆయన సోదరుడు జోగి రాముకు ఈనెల 13 వరకు కోర్టు రిమాండ్ విధించింది. ఈ క్రమంలో వారిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి పోలీసులు తరలించారు. జోగిని ఆస్పత్రికి తరలించిన సమయంలో ఆయన అనుచరులు భారీగా అక్కడకు చేరుకున్నారు. అనుచరులతో కలిసి భార్య శకుంతల, కుమారులు రాజీవ్, రోహిత్ ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రి వద్ద జోగి అనుచరులు, వైసీపీ కార్యకర్తలు ఆందోళన చేశారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన తోపులాటలో ఆస్పత్రి అద్దాలను జోగి అనుచరులు ధ్వంసం చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన పోలీసులు జోగి కుటుంబసభ్యులు, అనుచరులపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం కేసును నమోదు చేశారు.

# పోలీసుల విచారణకు శ్యామల



**కర్నూలు, నవంబర్ 3:** వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల పోలీసుల విచారణ ముగిసింది. కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై దుష్ప్రచారం చేశారంటూ చేసిన వ్యాఖ్యలపై శ్యామలకు పోలీసులు నోటీసులు అందజేశారు. విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈక్రమంలో (సోమవారం) వైసీపీ నేత విచారణకు వచ్చారు. కర్నూలు డీఎస్పీ ఆఫీసులో రెండు గంటల పాటు శ్యామలను డీఎస్పీ బాబు ప్రసాద్ విచారణ జరిపారు. దాదాపు 65 ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాదం ఘటనకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు చూపాలని డీఎస్పీ కోరినట్లు సమాచారం. విచారణ అనంతరం శ్యామల మీడియాతో మాట్లాడుతూ.. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని అన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపలేదా?.. బైకర్స్ బెల్టు షాపులో మద్యం తాగలేదా ? అంటూ బస్సు ప్రమాదంపై మరోసారి శ్యామల సంచలన వ్యాఖ్యలు చేశారు.అయితే.. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు శ్యామల ఉక్కిరిబిక్కిరి అయినట్లు తెలుస్తోంది. 'బస్సు ప్రమాదంపై నాకు ఎలాంటి అవగాహన లేదు. నేను బస్సు ప్రమాదం ఘటనా స్థలానికి వెళ్ల లేదు. వి. కావేరి ట్రావెల్స్ బస్సు యాజమాన్యం, బస్సు డ్రైవర్‌లతో, మద్యం తాగిన బైకర్‌లతో మాట్లాడలేదు. పార్టీ ఆదేశాల మేరకు వాళ్ళు చెప్పింది మాత్రమే మాట్లాడానని' పోలీసులకు శ్యామల చెప్పినట్లు సమాచారం.

# నారా లోకేష్ నేతృత్వంలో ఏపీలో విధ్వంస పాలన




**అమరావతి :** ఏపీ వైసీపీ కోఆర్డీనేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. నారా లోకేష్ నేతృత్వంలో విధ్వంసపాలన నడుస్తుందని దుయ్యబట్టారు. సోమ వారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారురాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ పాలనలో వ్యవస్థలన్నీ నీరుగారిపోతున్నాయని ఆరోపించారు. కేవలం వాంగ్మూలాల ఆధారంగా తమకు ఇష్టం వచ్చినవారిని జైల్లో పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్‌ను అక్రమంగా మద్యం కేసులో ఇరికించి జైల్లో పెట్టారని అన్నారు. జోగి రమేష్ ఇంట్లో పెన్ డ్రైవ్‌లు, హార్డ్ డిస్క్‌లు దొరికాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో అక్రమ మద్యం విక్రయాలు టీడీపీ నాయకుల కనుసన్నలలో జోరుగా జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. కూటమి నాయకులే అక్రమాలకు పాల్పడుతూ ఆ నెపాన్ని వైసీపీ నాయకులపై వేస్తూ అక్రమంగా కేసులు నమోదు చేయిస్తున్నారని వెల్లడించారు.తిరుపతి, సింహాచలం ఆలయాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనలు మరువకముందే కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాటపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. చంద్రబాబు పరిపాలన అంతా డొల్లతనమేనని విమర్శించారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదం చంద్రబాబు లోకేష్ సంతాపం

**అమరావతి, నవంబర్ 3:** తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు.కలిచివేసింది: చంద్రబాబుతెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.లోకేష్ ట్వీట్‌తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టడంతో పలువురు మృత్యువాత పడటం హృదయం ద్రవించిపోయింది. మృతులకు అశ్రు నివాళులు అర్పిస్తున్నాను.



మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాను.

గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.కాగా.. చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 20కి చేరింది. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరికాసేపట్లో మృతదేహాలను పోస్టుమార్టం పూర్తికానుంది. ఆర్టీసీ బస్సును కంకర లోడ్‌తో ఉన్నలారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మొదట 17 మంది చనిపోయినట్లు సమాచారం రాగా... ఆ తరువాత మృతుల సంఖ్య పెరిగి 20కు చేరింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మృతుల కుటుంబసభ్యులు చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి చేరుకుంటున్నారు. తమ వారి మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఫ్లెమింగో ఫెస్టివల్‌కు వేళాయె సైబీరియన్ పక్షుల రాకపై పవన్ ట్వీట్


**అమరావతి, నవంబర్ 3:** పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు, ఫ్లెమింగోలు అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటాయని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట ఘనంగా వేడుక చేసుకుంటామన్నారు.మూడు రోజుల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది పక్షి ప్రేమికులు హాజరవడం ఫ్లెమింగోలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఫ్లెమింగోలు జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు. ఏపీ ఆతిథ్యం నచ్చిందో ఏమో ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయని అన్నారుఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్య



క్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొంథా తుపానుకు ముందు నుంచే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని పవన్ అన్నారు.పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా అటవీ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టామన్నారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. పులికాట్‌ను ఫ్లెమింగోల శాశ్వత నివాస స్థావరంగా మార్చేందుకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజానికి గమ్యస్థానంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నామంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వింగ్డ్ గెస్ట్స్ ఆఫ్ ఏపీ అని హ్యాష్ ట్యాగ్‌తో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# లండన్‌లో సీఎం చంద్రబాబు బిజీబిజీ పారిశ్రామిక దిగ్గజాలతో

వ్యక్తిగత పర్యటన నిమిత్తం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు లండన్ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం బిజీబిజీగా గడపనున్నారు. వ్యక్తిగత పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. లండన్‌లో వివిధ పారిశ్రామిక దిగ్గజాలతో భేటీకానున్నారు. ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌గెరాల్డ్‌తో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం హిందూజా గ్రూప్ భారత ఛైర్మన్ అశోక్ హిందూజా, యూరోప్‌లోని హిందూజా గ్రూప్ ఛైర్మన్ ప్రకాశ్ హిందూజా, హిందూజా రెన్యూవబుల్స్ ఫౌండర్ శోమ్ హిందూజాలతో భేటీ అవుతారు. రోల్స్ రాయిస్ గ్రూప్ సీటీఓ నిక్కి గ్రేడి స్మిత్‌ను ముఖ్యమంత్రి కలవనున్నారు. అలాగే ఎస్రామ్, ఎమ్రామ్ గ్రూప్ ఛైర్మన్ శైలేష్ హిరనందానీతోనూ భేటీ అవుతారు.ఆపై శామ్కో హోల్డింగ్ లిమిటెడ్ ఛైర్మన్ సంపత్ కుమార్ మల్లాయతో సీఎం సమావేశమవుతారు. అనంతరం లండన్‌లోని పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశంలో



పాల్గొంటారు. విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. సీఐఐ రౌండ్ టేబుల్ సమావేశానికి బ్రిటిష్ హెల్త్ టెక్ పరిశ్రమల అసోసియేషన్ ఎండీ పాల్ బెంటన్, ఏఐపాలసీ ల్యాబ్, ఫిడో టెక్,బీజీ పేపర్ కంపెనీ, నేషనల్ గ్రాఫైన్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు హాజరుకానున్నారు. అలాగే ఈరోజు సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబుతో లండన్‌లోని భారత హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామి భేటీ కానున్నారు.కాగా.. లండన్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రెండు అవార్డులను అందుకోనున్నా రు. 4న ప్రతిష్ఠాత్మక సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్(ఐవోడీ) నుంచి భువనేశ్వరి రెండు అవార్డులు అందుకోనున్నారు. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో, ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును హెరిటేజ్ ఫుడ్స్ వీసీ, ఎండీ హోదాలో భువనేశ్వరి స్వీకరించనున్నారు.

# మంచి వెనకే చెడు అంతా డైవర్ట్ కోసమేనా వర్మ అనుమానాలు


**కాకినాడ, నవంబర్ 3:** ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో ముందుకు వెళుతుంటే జగన్ అండ్ టీం వాటిని డైవర్ట్ చేస్తున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఆరోపించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... కర్నూలులో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సభ హిట్ అయిన వెంటనే సింహాచలంలో గోడ కూలి పోయిందని తెలిపారు. మొంథా తుఫాన్ వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చంద్రబాబు ప్రభుత్వం అప్రమత్తమైందని.. ఆ వెంటనే శ్రీకాకుళం ఆలయంలో ప్రమాదం జరిగిందని అన్నారు. చంద్రబాబు మంచి పని ప్రజల్లోకి వెళుతుంటే వెంటనే ఇదెందుట్లు ఎందుకు అవుతున్నాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని. ఇటువంటి ఘటనలపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని.. వీటిపై డీజీపీ విచారణ జరపాలని కోరారు డైవర్ట్ చేయడానికి ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని దురుద్దేశంతో చేస్తున్నారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నిమిషంలో ఫీల్డ్‌లో దిగారని...




జగన్ మాత్రం ప్యాలెస్‌లోనే కూర్చున్నారని విమర్శించారు. సీఎం రిస్క్ చేసి మరీ ఫీల్డ్‌కు వచ్చారని తెలిపారు. జగన్ ఇప్పటి వరకు ప్యాలెస్ నుంచి ఎందుకు బయటకు రాలేదని నిలదీశారు. తుఫానుపై సీఎం చంద్రబాబు అడుగడుగునా అప్రమత్తమై పనిచేశారని తెలిపారు. గత ఐదేళ్లలో సీఎంగా జగన్ రాష్ట్రానికి ఏం వెలగబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. విపత్తుల సమయంలో జగన్ ఎప్పుడైనా పర్యటించారా. గాలిలో తిరగడం తప్ప ఏం చేశారంటూ ఫైర్ అయ్యారు. కష్టం వస్తే చంద్రబాబు 5 నిమిషాల్లో అక్కడ ఉంటున్నారని తెలిపారు. గత వైసీపీ హయాంలో ఐదు ప్రకృతి విపత్తులు వచ్చాయని.. అయినా ఏనాడు ప్రజలను ఆదుకోలేదని దుయ్యబట్టారు. 30 వేల కోట్లు రైతుల నష్టపోతే మీరు ఇచ్చింది కేవలం రూ.2 వేలు కోట్లు మాత్రమే అంటూ మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# వికసిత భారత్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు

**అనకాపల్లి:** భారత దేశ ఆర్థిక వ్యవస్థలో పరిశ్రమలే కీలకమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఇక్కడి ప్రజల సెంటిమెంట్‌ను గౌరవించి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే కొనసాగిస్తామని తెలిపారు.విశాఖ ఉక్కును గాడిలో పెట్టడానికి, పటిష్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూ.1140 కోట్ల ప్యాకేజీ అందించిందని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో వికసిత భారత్ లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో డిసెంబర్ నెలలో మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ జరగబోతోందని భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే



భారతదేశం నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించే విధంగా విశాఖలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.విశాఖ స్టీల్ ప్లాంట్ 7.3 టన్నుల సామర్థ్యంతో పని చేస్తుందన్నారు. నక్కపల్లిలో ఏర్పాటు చేసే స్టీల్ ప్లాంట్ తొలి దశలోనే 17 టన్నుల సామర్థ్యంతో పని చేస్తుందని వివరించారు. 2029 నాటికి నక్కపల్లి స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కపల్లిలో ఏర్పాటు చేసే పరిశ్రమకు సంబంధించి సంస్థలన్నింటికీ అన్ని అనుమతులు మంజూరు చేసామని భూపతి రాజు శ్రీనివాస్ వర్మ వెల్లడించారు.

# బిహార్ ఎన్నికల్లో అత్యంత సంపన్న అభ్యర్థి- రూ.170 కోట్ల ఆస్తులు




**బిహార్ :**బిహార్అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అత్యంత సంపన్న అభ్యర్థి ఆస్తుల గురించి తెలిస్తే షాకవుతారు. ఆయన సతీమణి ఆస్తుల లెక్క తెలిస్తే తప్పక అవాక్కవుతారు. ఎన్నికల సంఘానికి అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్లలోని ఆస్తిపాస్తుల సమాచార ంతో ఓ నివేదికను అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విడుదలచేసింది. ఇంతకీ నవంబరు 6న తొలి విడత పోలింగ్ జరగనున్న 121 స్థానాల్లో ఎంతమంది అభ్యర్థులు మిలియనీర్లు అత్యంత సంపన్న అభ్యర్థి ఎవరు ఆయన ఆస్తి, సతీమణి ఆస్తి ఎంత స్థిర, చరాస్తుల విలువ ఎంత ఈ కథనంలో చూద్దాం.రూ. 83.35 కోట్ల చరాస్తులు, రూ. 86.65 కోట్ల స్థిరాస్తులుబిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అత్యంత ధనిక అభ్యర్థి కుమార్ ప్రణయ్. ఈయన బీజేపీ తరఫున ముంగేర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. కుమార్ ప్రణయ్ మొత్తం ఆస్తుల విలువ రూ. 170 కోట్లు. ఇందులో రూ. 83.35 కోట్లు విలువైన నగదు, బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, ఇతర పెట్టుబడులు ఉన్నాయి. మరో రూ. 86.65 కోట్లు విలువైన వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములు, భవనాలు ఉన్నాయి. ఒక చిన్న తరహా వ్యాపార గ్రూప్ వార్షిక టర్నోవర్ కంటే ఎక్కువ రేంజులోనే కుమార్ ప్రణయ్ ఆస్తులు ఉండటం విశేషం.సతీమణి ఆస్తి రూ. 132 మాత్రమేకుమార్ ప్రణయ్ సతీమణికి ఆశ్చర్యకరంగా కేవలం రూ. 132 విలువైన చరాస్తులే ఉన్నాయని ఏడీఆర్ వెల్లడించింది. గత ఐదేళ్ల వ్యవధిలో కుమార్ ప్రణయ్ ఆదాయంతో పాటు ఆస్తుల విలువ రెట్టింపు అయింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఆయన వార్షిక ఆదాయం రూ. 4.36 లక్షలు. 2024-25 నాటికి ఇది కాస్తా రూ. 10.75 లక్షలకు పెరిగిపోయింది. అంటే ఐదేళ్లలోనే కుమార్ ప్రణయ్ వార్షిక ఆదాయం 146 శాతానికిపైగా పెరిగింది. కానీ ఆయన భార్య దగ్గర రూ. 132 మాత్రమే ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో ప్రస్తావించడం గమనార్హం.రూ. 3.26 కోటురూ. 170 కోట్లు2020 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ముంగేర్ నుంచి కుమార్ ప్రణయ్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈసారి కూడా బీజేపీ నుంచి టికెట్ దక్కించుకున్నారు. ఇప్పటికే ముంగేర్‌లో ఆర్థికంగా తిరుగులేని రేంజులో ఉన్న ఆయన, రాజకీయాల్లోనూ కొత్త ఎత్తులకు చేరుకున్నారని ఏడీఆర్ గణాంకాలతో స్పష్టమవుతోంది. ఏడీఆర్ తాజా నివేదిక ప్రకారం, తొలి విడత పోల్స్ జరగనున్న 121 స్థానాల్లో 1,303 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వీరిలో 519 మంది (40 శాతం మంది) మిలియనీర్లే. ఒక్కో అభ్యర్థి సగటు ఆస్తుల విలువ రూ. 3.26 కోట్లు. అయితే వీళ్లందరికీ అందనంత ఎత్తులో కుమార్ ప్రణయ్ ఉన్నారు. కొండంత సంపద ఉన్నా, కుమార్ ప్రణయ్‌కు అస్సలు నేర నేపథ్యం లేకపోవడం విశేషం. బిహార్ తొలి విడత పోల్స్‌లో పోటీ చేస్తున్న 30 శాతం మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. కానీ ప్రణయ్‌పై ఒక్క క్రిమినల్ కేసు కూడా నమోదు కాలేదు.

# పప్పు, తప్పు, అప్పు ఇండియా కూటమి నేతలపై యోగి సెటైర్లు



**పాట్నా:** బిహార్ లో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన అభివృద్ధిపై విపక్ష 'ఇండియా' కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. మహాత్మాగాంధీ మూడు కోతుల గురించి అందరికీ తెలిసే ఉంటుందని, ఇప్పుడు ఇండియా కూటమిలో మూడు ఉన్నాయని, అవి 'అప్పు, తప్పు, పప్పు' అని విమర్శించారు. పప్పు నిజం మాట్లాడరని, తప్పు నిజం చూడలేరని, అప్పు నిజం వినరని చెప్పారు. ఈ నేతలకు ఎన్డీయే ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కనపడదు, వినపడదు, దానిపై మాట్లాడరని సైటర్లు వేశారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్భంగాలో సోమవారంనాడు జరిగిన సభలో యోగి మాట్లాడారు.పేదలను పట్టించుకోలేదుకాంగ్రెస్ మద్దతుతో ఆర్జేడీ పాలన సాగించినప్పుడు పేదలను పట్టించుకోలేదని, రేషన్, ప్రభుత్వ స్కీములు దక్కనీయలేదని అన్నారు. 2005కు ముందు కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో పేద ప్రజలు జబ్బు పడితే కనీస వైద్య సౌకర్యాలు లేక ప్రాణాలు కోల్పోయే వారని తెలిపారు.కాంగ్రెస్ విధానాల వల్లే కశ్మీర్ వివాదాస్పద ప్రాంతమైందని, ఈరోజు ప్రధాని మోదీ, అమిత్‌షాలు ఉగ్రవాదం నుంచి కశ్మీర్‌కు విముక్తి కలిగించారని చెప్పారు. హిందువులు కశ్మీర్‌ను విడిచివెళ్లడానికి కాంగ్రెస్ చేసిన పాపమే కారణమని 27 ఏళ్ల తర్వాత కశ్మీర్ వెళ్లిన ఒక నటుడు చెప్పినట్టు తాను విన్నానని, ఇప్పుడు మిథిల, బిహార్ ప్రజలు అక్కడ ప్రశాంతంగా జీవిస్తున్నారని యోగి చెప్పారు. విపక్ష పార్టీలు రాముడికి వ్యతిరేకులని, హిందూ విశ్వాసా లను గౌరవించరని తప్పుపట్టారు. రాముడు, జానకి మాత ఉనికినే కాంగ్రెస్ ప్రశ్నించిందని, దీనిపై సుప్రీంకోర్టులో అఫిడవిట్ కూడా దాఖలు చేశారని చెప్పారు.ఆర్జేడీ హయాంలో బిహార్‌లో 70 మందికి పైగా ఊచకపోతకు గురయ్యారని, కులాలపై కులాలను ఉసిగొల్పడం, వర్తకుల్లో అభద్రతాభావం నెలకొల్పడం, తుపాకులు, పిస్తోళ్లు చూపించి శాంతి భద్రతలను ధ్వంసం చేయడం వంటివి చోటుచేసుకున్నాయని చెప్పారు. కుల ప్రాతిపదికపై ప్రజలను విడకొట్టి జాతీయ భద్రతను బలహీనపరచడమే ఈ పార్టీల లక్ష్యమని విమర్శించారు.

# నవంబర్ 14 రాహుల్ లాలూ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయ్



**బిహార్ :** మహాగఠ్‌బంధన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా. నవంబర్ 14న బిహార్‌లో మరోసారి ఎన్డీఏ గెలుస్తుందన్న ఆయన, లాలు ప్రసాద్, రాహుల్ గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయని జోస్యం చెప్పారు. నాయకత్వలేమితో పాటు విధానపర నిర్ణయాలు తీసుకోవడంలో క్లారిటీ లేదని దుయ్యబట్టారు. ఎన్డీఏ ఐక్యంగా ఉందన్న ఆయన, కూటమిని మహాభారతంలోని పంచ పాండవులతో పోల్చారు. బిహార్‌లో సీతా మందిర్‌కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే సీతామఢీ నుంచి అయోధ్యకు వందే భారత్ రైలును ప్రారంభిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు.'సీతా మందిర్‌కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే సీతామఢీ నుంచి అయోధ్య వరకూ వందే భారత్ రైలును ప్రారంభిస్తాం. అప్పుడు అయోధ్యకు వచ్చేవారు సీతామఢికి కూడా వస్తారు. తద్వారా బిహార్ పర్యాటకానికి చాలా లాభం కలుగుతుంది. పునౌర ధామ్ బాగా అభివృద్ధి చెందడానికి కారణంగా అవుతుంది. బిహార్ ఎన్నికలు ముగిశాక ఏం అవుతుందో తెలుసా. నా మాటలు గురుపెట్టుకోండి. నవంబర్ 14న 12గంటలకు బ్యాలెట్ బాక్స్‌లు తెరుస్తారు. 1గంటలకు వరకూ లాలు ప్రసాద్, రాహుల్‌గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకపోతాయి. బిహార్?లో ఎన్డీఏ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. మహాగఠ్‌బంధన్‌కు నాయకత్వంతో పాటు విధానపర నిర్ణయాల్లో క్లారిటీ లేదు. వారికి కనీసం ఏ స్థానంలో ఎవరు పోటీ చేస్తున్నారో కూడా తెలియదు. మరోవైపు ఎన్డీఏలోని ఐదు పార్టీలు పంచ పాండవుల్లా ఐక్యంగా ఉన్నారు. కలిసికట్టుగా బిహార్?లోని 243 స్థానాల్లో పోటీ చేస్తున్నాం."-అమిత్ షా, కేంద్ర హోంమంత్రిబిహార్‌లో వరదలను అరికట్టేందుకు 11వేల కోట్లతో పనులు చేపట్టామని అమిత్ షా తెలిపారు. సోనబర్సా నాన్‌పుర్‌లో 505 కోట్లతో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామని వివరించారు. మిథిలాంచల్‌కు నాలెడ్జ్ హబ్ వస్తుందన్నారు. డిఫెన్స్ కారిడాంతోపాటు బిహార్ లోని పలు జిల్లాల్లో పరిశ్రమలు నిర్మిస్తామని షా పేర్కొన్నారు. లాలూ ప్రసాద్ పాలనలో బిహార్ మొత్తం కుంభకోణాలతో నిండి పోయిందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, నీతీశ్‌కుమార్ నేతృత్వంలో మాత్రమే బిహార్ అభివృద్ధి చెందుతోందని అమిత్ షా వెల్లడించారు.

# ఏ ప్రధాని కూడా ఇలాంటి పదాలు వాడటం వినలేదు



**బిహార్** ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన తుపాకీ వ్యాఖ్యలపై ఆర్?జేడీ నేత, ప్రతిపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ తీవ్రంగా స్పందించారు. తనను సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అంగీకరించలేదని, ఆ పార్టీ తలకు నాటు తుపాకీని గురిపెట్టి మరి? పేరును ప్రకటించేలా చేసిందని ప్రధాని మోదీ చెప్పడంపై మండిపడ్డారు. ఒక ప్రధానమంత్రి అలాంటి పదాలు వాడటం తాను ఎప్పుడూ వినలేదని ఆయన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'ప్రధాని వ్యాఖ్యలపై నేను చెప్పడానికి ఏం లేదు. గతంలో ఏ ప్రధాని కూడా అలాంటి పదాలు వాడటం నేను ఎప్పుడూ వినలేదు. ఇది ఆయన ఆలోచనా విధానాన్ని చూపిస్తుంది. ప్రధాని గుజరాత్‌కు వెళ్లినప్పుడల్లా ఐటీ ఫ్యాక్టరీలు, సెమీకండక్టర్ యూనిట్లు, డేటా సెంటర్ల గురించి మాట్లాడుతారు. కానీ ఆయన బిహార్‌కు వచ్చినప్పుడు, ఆయన నాటు తుపాకీల గురించి మాట్లాడుతారు. బహుశా ఆయన ఇతరులను ఎన్?డీఏ చేరేలా చేయడానికి తుపాకులు గురిపెట్టి ఉండొచ్చు. నేను దానిపై వ్యాఖ్యనించలచుకోలేదు' అని తేజస్వీ యాదవ్ అన్నారు.ఇక బిహార్?లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని తేజస్వీ యాదవ్ పునరుద్ఘాటించారు. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు విడుదలవుతాయని, 18న ప్రభుత్వం కొలువు దీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆరోజు ప్రమాణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి బిహార్‌ను సందర్శిస్తున్నారని, పరిస్థితిని గమనించాలని అన్నారు. నేరం జరగకుండా ఒక్కరోజు కూడా గడవటం లేదని ఆరోపించారు. కానీ మహాగఠ్‌బంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక మార్పు వస్తుందని తెలిపారు. కులమతాలతో సంబంధం లేకుండా ఈ నెల 26 నుంచి జనవరి 26 వరకు నేరస్థులందరినీ జైళ్లకు పంపిస్తామని పేర్కొన్నారు. సాధ్యమైనంత కఠిన చర్యలు వారిపై తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఆదివారం బిహార్‌లో జరిగి ప్రచార కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ విపక్షాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తున్న ఆర్‌జేడీ, కాంగ్రెస్ మధ్య సంబంధాలు సవ్యంగా లేవని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్?జేడీ వ్యక్తులు ఆ పార్టీ తలపై తుపాకీ ఎక్కుపెట్టి తేజస్వీ పేరు ప్రకటించేలా చేశారని విమర్శించారు. రెండు పార్టీల మధ్య విపరీతమైన ద్వేషం ఉందని, ఫలితాల తర్వాత ఒకరి తలలొకరు పగలగొట్టుకుంటారని పేర్కొన్నారు. జంగిల్‌రాజ్‌ను బిహార్ ప్రజలు మరిచిపోలేదని, ఎన్?డీఏ సుపరిపాలనకే వారు ఓటు వేస్తారని అన్నారు. ఈ సభల్లో బిహార్ ఎన్నికల్లో అధికార ఎన్?డీఏ ప్రభుత్వం రికార్డు స్థాయి విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ తేజస్వీ యాదవ్‌మండిపడ్డారు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం 20 మంది మృతి, 300 మందికి గాయాలు



**ఆఫ్ఘనిస్తాన్:** రాత్రి ఆఫ్ఘనిస్తాన్‌లో 6.3 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. దాదాపు 20 మంది మృతి చెందగా, 300 మందికి పైగా గాయపడ్డారు. భూకంపం ధాటికి మజార్-ఇ-షరీఫ్ దెబ్బతింది.ప్రకారం, పవిత్ర మందిరం సమీపంలో దాదాపు 28 కి.మీ లోతులో భూకంపం సంభవించిందని అధికా రులు పేర్కొన్నారు. మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నా రు. దాదాపు 523,000 జనాభా కలిగిన మజార్-ఎ షరీఫ్ సమీపంలో 28 కి.మీ లోతులో భూకంపం సంభవించిందని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.సోమవారం తెల్లవారుజామున ఉత్తర ఆఫ్ఘనిస్తాన్ నగరమైన మజార్-ఎ షరీఫ్ సమీపంలో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు 20 మంది మరణించినట్లు వార్తలు వచ్చాయని, 300 మంది గాయపడ్డారని ఆరోగ్య శాఖ ప్రతినిధి సమీమ్ జోయాండా అన్నారు. గాయపడిన వారిని ఆరోగ్య కేంద్రాలకు తరలించారు. సోమవారం ఉదయం నాటికి ఆసుపత్రుల నుండి అందిన నివేదికల ఆధారంగా మరణాల సంఖ్య పెరిగిందని ఆయన అన్నారు. భూకంపం మజార్-ఎ-షరీఫ్‌లో కొంత భాగాన్ని కూడా దెబ్బతీసిందని ఆఫ్ఘనిస్తాన్‌లోని బాల్? ప్రావిన్స్ ప్రతినిధి హాజీ జైద్ తెలిపారు.భూకంప ప్రభావం గురించి సమాచారాన్ని రూపొందించే ఆటోమేటెడ్ వ్యవస్థ అయిన పేజర్ వ్యవస్థపై ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పేజర్ పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని, విపత్తు విస్తృతంగా వ్యాపించే అవకాశం ఉందని సూచిస్తుంది. భారత ఏజెన్సీ నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ప్రకారం, ఆదివారం (నవంబర్ 2, 2026) రాత్రి 20:40:52 గంటలకు మొదటి భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.9గా నమోదైంది. ఐదు గంటల్లోనే, రెండవ భూకంపం హిందూ కుష్ ప్రాంతంలో సంభవించింది. ఇది రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైంది. కాగా, బాల్? మరియు సమంగాన్ ప్రావిన్సులలోని కొన్ని ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యా యని, దీని ఫలితంగా అనేక మంది పౌరులు మరణించారని ఆఫ్ఘన్ తాలిబాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.సైనిక రెస్క్యూ, అత్యవసర సహాయ బృందాలు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని, ప్రజలను రక్షించడానికి, గాయపడిన వారిని తరలించడానికి, బాధిత కుటుంబాలకు సహాయం చేయడానికి కార్యకలాపాలను ప్రారంభించాయని ఒక ప్రకటనలో తెలిపింది. సహాయక బృందాలు చురుగ్గా పనిచేస్తున్నాయని, మృతులు, గాయపడిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి షర్ఫత్ జమాన్ అన్నారు.ఆఫ్ఘనిస్తాన్‌లో, ముఖ్యంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్లు కలిసే హిందూ కుష్ పర్వత శ్రేణికి సమీపంలో భూకంపాలు సర్వసాధారణం. దశాబ్దాల యుద్ధం తర్వాత, ఆఫ్ఘనిస్తాన్ విస్తృతమైన పేదరికం, తీవ్రమైన కరువు, పొరుగున ఉన్న పాకిస్తాన్, ఇరాన్ లక్షలాది మంది ఆఫ్ఘన్‌లను బహిష్కరించడం వంటి అనేక సంక్షోభాలతో పోరాడుతోంది.

# మద్యం మత్తులో బీభత్సం సృష్టించిన ట్రక్ డ్రైవర్ 10 మంది మృతి



**రాజస్థాన్:** వరుస రోడ్డు ప్రమాదాలతో దేశం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. రెండు రోజుల వ్యవధిలో దేశ వ్యాప్తంగా మూడు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. (ఆదివారం) రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో ఓ టెంపో కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో 18 మంది చనిపోయారు. ( సోమవారం) తెలంగాణ రంగారెడ్డి జిల్లాలో బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో 19మంది మృతిచెందగా.. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ రెండు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో ప్రమాదం సంచలనం సృష్టిస్తోంది.రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఓ ట్రక్ డ్రైవర్ తాగిన మత్తులో బీభత్సం సృష్టించాడు. ట్రక్కుతో ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో 10 మంది వరకూ ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇక, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రమాదం జరిగిన లోహమండి రోడ్‌లోని ఓ షాపులో రికార్డు అయ్యాయి. ఆ సీసీటీవీ ఫుటేజీ వీడియోలో భీకర దృశ్యాలు ఉన్నాయి. ఆ ట్రక్ అడ్డం వచ్చిన వాహనాన్ని వాయు వేగంతో ఢీకొట్టుకుంటూ వెళ్లి పలువురి ప్రాణాలు తీసింది.బ్రేకులు వెయ్యని డ్రైవర్.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఓ దారుణమైన విషయం బయటపడింది. ట్రక్ అదుపు తప్పిన తర్వాత ఆ డ్రైవర్ అర కిలోమీటర్ వరకు బ్రేకులు వెయ్యలేదు. అడ్డం వచ్చిన ఢీకొట్టుకుంటూనే వెళ్లిపోయాడు. పోలీసులు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. అతడ్ని విచారిస్తున్నారు.

# అడగడానికి ఇంకేమీ ప్రశ్నలు లేవా



**బెంగళూరు:** కర్ణాటకలో నాయకత్వ మార్పు అవకాశాలపై మీడియా అడిగి ప్రశ్నకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సోమవారంనాడు ఘాటుగా స్పందించారు. 'మీరు ప్రతిసారి దీని గురించే ఎందుకు మాట్లాడతారు? ఇప్పుడు ఆ ప్రశ్న అడగాల్సిన పనేముంది అధిష్ఠానం కాకుండా ఎవరు ఏమి మాట్లాడినా దానికి అంతగా ప్రాధాన్యత ఉండదు' అని సమాధానమిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఐదున్నరేళ్ల పాలనలో రెండున్నరేళ్లు పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో నాయకత్వ మార్పు జరగవచ్చని కొందరు ఊహాగానాలు చేస్తుండగా, కొందరు ఈ పరిణామాలను 'నవంబర్ రివల్యూషన్'గా పిలుస్తున్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని ఆయన మద్దతుదారులు డిమాండ్ చేస్తున్నారు.హైకమాండ్ ఏదైనా చెప్పిందా అని సీఎంను మీడియా తాజాగా ప్రశ్నించగా ఆయన సూటిగా స్పందించారు. ప్రజలు ఏదో ఒకటి చెబుతుంటారని, వారి మాటలు పట్టించుకోవాల్సి అవసరం లేదని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే దీనిపై ఏమైనా చెప్పారా? వారు ఏదైనా చెబితేనే దాని గురించి ప్రశ్నించాలని సూచించారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై.బిహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై పార్టీ హైకమాండ్‌తో మాట్లాడతానని సిద్ధరామయ్య చెప్పారు. నవంబర్ 6,11 తేదీల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నారు. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి. ఆ మరుసటి రోజు కాంగ్రెస్ అగ్రనేతలను సిద్ధరామయ్య కలుసుకోనున్నారు.

# బీజేపీ నేత అదృశ్యం



**లక్నో:** కాల్పుల ఘటన తర్వాత బీజేపీ నేతను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇరువర్గాల మధ్య రాజీ తర్వాత ఆయనను వదిలేశారు. ఆ తర్వాత ఆ బీజేపీ నేత అదృశ్యమయ్యారు. అయితే ఆయనను అక్రమంగా పోలీస్ కస్టడీలో ఉంచినట్లు కుటుంబం ఆరోపించింది. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. హమీర్‌పూర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు ప్రీతమ్ సింగ్ కిసాన్‌కు పెట్రోల్ బంకు ఉన్నది. అక్టోబర్ 18 అర్ధరాత్రి దాటిన తర్వాత కొందరు వ్యక్తులు బంకు సిబ్బందిపై దాడి చేశారు. ఈ నేపథ్యంలో లైసెన్స్ ఉన్న రైఫిల్‌తో ప్రీతమ్ సింగ్ కాల్పులు జరిపాడు.కాగా, కాల్పుల సమాచారం తెలుసుకున్న 25 మంది పోలీసులు ఆ పెట్రోల్ బంకు వద్దకు చేరుకున్నారు. ప్రీతమ్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. లైసెన్స్ ఉన్న రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అర్ధరాత్రి వేళ ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.మరోవైపు ఆ మరునాడు పోలీస్ స్టేషన్ వద్ద ఇరువర్గాల మధ్య రాజీ కుదిరింది. దీంతో ప్రీతమ్ సింగ్‌ను పోలీసులు వదిలేశారు. ఆయనను కారులో ఇంటి వద్ద దించినట్లు కొందరు వ్యక్తులు తెలిపారు. అక్టోబర్ 21, 23న తన అనుచరులతో ఆయన సమావేశమయ్యారు. ఆ తర్వాత అదృశ్యమయ్యారు. కాగా, అక్టోబర్ 19 నుంచి ప్రీతమ్ సింగ్‌ను పోలీసులు అక్రమంగా కస్టడీలో ఉంచినట్లు ఆయన కుటుంబం ఆరోపించింది. ఆయన మిస్సింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోర్టులో హాజరుపర్చాలని కోరుతూ అక్టోబర్ 27న అలహాబాద్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు.మరోవైపు అదృశ్యమైన బీజేపీ నేత ప్రీతమ్ సింగ్ కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఆయన మొబైల్ ఫోన్ ట్రాక్ చేయగా పెట్రోల్ బంకు పక్కనే ఉన్న ఆయన నివాసం వద్ద చివరిసారి ఉన్నట్లు గుర్తించారు. గెజిటెడ్ అధికారి, అడ్మినిస్ట్రేటివ్ మెజిస్ట్రేట్ పర్యవేక్షణలో ఆ ఇంట్లో సోదా చేసినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు.కాగా, ప్రభుత్వంలోని అనేక మంది మంత్రులకు ప్రీతమ్ సింగ్ సన్నిహితుడు. 2007 అసెంబ్లీ ఎన్నికలతోపాటు 2009 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రీతమ్ సింగ్ అదృశ్యం కావడం కలకలం రేపింది.

## ఉద్యోగమిప్పించమని వచ్చి ఎమ్మెల్యేని కుళ్లబొడిచేశాడు



**బెంగాల్ :** బ్రతకడానికి ఉద్యోగం లేక నానా అవస్థలు పడుతున్నా. ఎమ్మెల్యే సార్ ని కలిసి ఉద్యోగం ఇప్పించమని కోరతా. ఇదీ ఎమ్మెల్యే ఇంటి దగ్గరున్న సెక్యూరిటీ సిబ్బందికి ఆ వ్యక్తి చెప్పిన మాట. సరేకదాని. ఆ వ్యక్తిని ఎమ్మెల్యే ఇంట్లోకి వెళ్లనిచ్చారు సిబ్బంది. అంతే, ఎమ్మెల్యేకి దూరం నుంచి నమస్కారం పెట్టిన సదరు వ్యక్తి, దగ్గరకి వెళ్లాడోలేదో. అదే పనిగా ఎమ్మెల్యే పొట్ట మీద పిడిగుద్దులు కురిపించాడు. క్షణం ఆలస్యం చేయకుండా అదేపనిగా ఎక్కడ దొరికితే అక్కడ శరీరాన్ని కుళ్ళబొడి చేశాడు.ఈ విస్తుబోయే ఘటన పశ్చిమబెంగాల్ లో జరిగింది. బాధిత వ్యక్తి పశ్చిమ బెంగాల్‌కు చెందిన తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అయిన జ్యోతిప్రియ మల్లిక్. సదరు ఎమ్మెల్యే సాక్షాత్తూ తన నివాసంలోనే దాడికి గురయ్యారు. ఆదివారం రాత్రి బిధాన్నగర్ సాల్ట్ లేక్ ప్రాంత ంలోని ఎమ్మెల్యే నివాసం వద్దకు వచ్చిన యువకుడు ఇంతపని చేశాడుఈ హఠాత్ప రిణామంతో ఎమ్మెల్యేకి ఆ క్షణం ఏంజరుగుతోందో. ఏమీ పాలుపోలేదు. గుద్దు గుద్దుకీ తీవ్ర గందర గోళానికి గురైన ఎమ్మెల్యే మల్లిక్. అంతలోనే తేరుకుని బిగ్గరగా కేకలు వేశారు. ఉన్న ఫళంగా ఇం ట్లో నుంచి దిక్కులు పిక్కటిల్లేలా అరుపులు వినిపించడంతో భద్రతా సిబ్బంది పరుగుపరుగున లోనికి వెళ్లారు. విషయం తెల్సుకుని దాడికి పాల్పడ్డ యువకుడ్ని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగి ంచారు. బెంగాల్ వ్యాప్తంగానే కాదు, దేశ వ్యాప్తంగా ఉన్న రాజకీయనేతల్ని కలవరపాటుకు గురిచేస్తోంది.

## అధిక బరువుతో అవస్థలు పడుతున్నారా..? అయితే ఈ పండ్లను రోజూ తినండి, ఎంతో మేలు జరుగుతుంది.



ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.

**బెర్రీలు, యాపిల్..**

అధిక బరువు తగ్గేందుకు గాను బెర్రీ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సైతం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అని అంటుంటారు. ఆ ప్రకారమే రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే శరీరంలోని కొవ్వును కరిగించుకుని అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేలా చేయడంలో యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును నియంత్రణలో ఉంచుతుంది.


**గ్రేప్ ఫ్రూట్, పుచ్చకాయలు..**

అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి గ్రేప్ ఫ్రూట్ కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే బరువు తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. పుచ్చకాయలు మనకు కేవలం వేసవిలోనే కాదు, ప్రస్తుతం అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల పుచ్చకాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలిగి ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తినేలా చేస్తాయి. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది.

**పియర్స్, కివి, అవకాడో..**

పియర్స్ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మేలు జరుగుతుంది. ఈ పండ్లు కూడా బరువును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ పండ్లలోనూ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. రోజూ ఒక కివి పండును తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. కివి పండ్లను తింటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. రోజూ ఒక అవకాడోను తింటున్నా కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా బరువు తగ్గేందుకు కూడా దోహదం చేస్తాయి. ఇలా ఆయా రకాల పండ్లను తరచూ తింటుంటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు. రోజూ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. దీంతో వారికి చక్కని వ్యాయామం జరిగేది. దీని వల్ల వారు ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా శారీరక దారుఢ్యం ఉండేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే అన్ని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం వ్యాయామం లేదా శారీరక శ్రమ లేకపోవడమే అని చెప్పవచ్చు. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే మనకు అనేక రకాల వ్యాయామాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా మంది తమకు సౌకర్యవంతంగా ఉండే వ్యాయామాలను చేస్తుంటారు. ఇక అలాంటి వ్యాయామాల్లో స్కిప్పింగ్ కూడా ఒకటి. దీన్నే రోప్ జంపింగ్ లేదా స్కిప్పింగ్ రోప్స్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాయామాన్ని చాలా మంది చేస్తుంటారు. అయితే దీన్ని రోజూ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

**కొవ్వు కరుగుతుంది**

స్కిప్పింగ్ వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. కార్బన్ డయాక్సైడ్ సులభంగా బయటకు వెళ్లిపోతుంది. స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు చక్కని వ్యాయామం అవుతుంది. ముఖ్యంగా పొట్ట, తొడలు, పిరుదులకు చక్కని వ్యాయామం అవుతుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. శరీరం సన్నగా నాజూగ్గా మారుతుంది. కండరాలు దృఢంగా మారి చక్కని దేహ దారుఢ్యం సొంతమవుతుంది. శరీరంలో శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. ఈ వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని కొవ్వు సులభంగా కరిగిపోతుంది. రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే శరీరం సుమారుగా 300 క్యాలరీల వరకు శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి

**- నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి**

**- మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి**



**కరీంనగర్** చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ. 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని, చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మత్స్యశాఖ అధికారులు, పాల్గొన్నారు.

# డిజెలపై వినియోగం పై నిషేధాజ్ఞలు పొడగింపు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం ఐపీఎస్.**

**- కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ**

**- నెల 30 వరకు పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.**



**కరీంనగర్.** చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్దకాలుష్యం నుండి కాపాడేందుకు భారీ అసౌకర్యం తో కూడిన డిజె ధ్వని వినియోగంపై నిషేదాజ్ఞలు విధించడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డిజె సౌండ్లను వినియోగిస్తున్న విషయం విదితమే. వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ ల వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏ ఏ ప్రాంతాల్లో ఏమేరకు ఏ స్థాయిలో మైక్ సెట్లు వినియోగించాలో పరిమితులున్నాయని, వాటికి లోబడి వినియోగించుకోవాలని, ముందస్తుగా అనుమతి పొందినట్లైతే వాటిని అనుసరించి భద్రత పరమైన సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. కమీషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు డిజెల వినియోగంపై యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని, పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. నిషేదాజ్ఞలు ఉల్లఘించే వారిపై ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసుచట్టం, ఫసలి నిబంధనలనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కమీషనర్ తెలియజేశారు.

# అనుమతి లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : అధికారులు స్పష్టం

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారుల సమీక్ష అక్రమ మట్టి త్రవ్వకాలకు చెక్**



**అశ్వారావుపేట.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గనులు భూగర్భ శాఖ అధికారులు అక్రమ మట్టి త్రవ్వకాలు, రవాణాపై పట్టు బిగించారు. ఇటీవల అశ్వారావుపేట గ్రామ రెవెన్యూ పరిధిలో అనుమతి లేకుండా మట్టి త్రవ్వకాలు జరిగినట్టు సమాచారం అందడంతో, జిల్లా గనులు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు మరియు రాయల్టీ ఇన్స్పెక్టర్ జి. దినేష్ కుమార్, తహసీల్దారు అశ్వారావుపేట కలిసి సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించి క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించారు. మట్టి త్రవ్వకాలపై స్థల పరిశీలనపరిశీలనలో త్రవ్వబడిన మట్టిని మండల స్థాయిలోని కొన్ని అభివృద్ధి పనుల కోసం సరఫరా చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే, అనుమతులు లేకుండా మట్టి త్రవ్వడం చట్టవిరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశ్వారావుపేట గారు మాట్లాడుతూ ఎవరైనా మైనింగ్ శాఖ అనుమతులు పొందకుండా మట్టిని తవ్వినా, తరలించినా, లేదా విక్రయించినా కఠిన చర్యలు తప్పవు. ఇలాంటి చర్యలను సహించం. ఇకపై ఎవరైనా మట్టిని అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. పట్టా భూముల విషయంలో కూడా హెచ్చరికలు జారీ చేశారుపట్టా భూమిలో మట్టి త్రవ్వకాలు జరిగితే, ఆ పట్టాదారు పూర్తి బాధ్యత వహించాలి. అనుమతి లేకుండా తవ్వకాలు కొనసాగితే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి, పట్టా రద్దు చేసే చర్యలు తీసుకుంటాం అని ఆయన స్పష్టం చేశారు. అక్రమ త్రవ్వకాలకు చెక్జిల్లాలో ఇటీవల మట్టి, ఇసుక మరియు ఇటుక బట్టీల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖలు సమన్వయంగా చర్యలు తీసుకుంటున్నాయని సహాయ సంచాలకులు శ్రీ జి. దినేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో పోలీస్, రెవెన్యూ %ఽ% మైనింగ్ శాఖలు సమన్వయంగా పని చేస్తూ అక్రమ మట్టి త్రవ్వకాలు, అక్రమ ఇటుక బట్టీల నిర్వహణను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. ఇకపై ఏ రకమైన అక్రమ త్రవ్వకాలు జరగకుండా పర్యవేక్షణ మరింత కఠినంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నాలా సర్టిఫికేట్ తప్పనిసరిఇటుక బట్టీలకు సంబంధించి కూడా అధికారుల సూచనలు వెలువడ్డాయి. సహాయ సంచాలకులు దినేష్ కుమార్ తెలిపారు. ఇటుక బట్టీల నిర్వహణకు సంబంధించి రెవెన్యూ అధికారులు జారీ చేసే నాలా సర్టిఫికేట్ తప్పనిసరి. సర్టిఫికేట్ లేకుండా ఇటుక బట్టీ నడపడం చట్టవిరుద్ధం. సంబంధిత యజమానులపై చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ప్రజలకు హెచ్చరిక –చట్టపరమైన చర్యల బాటఇకపై ఎవరికైనా అక్రమ మట్టి త్రవ్వకాలు లేదా రవాణా విషయాలు గమనించినపుడు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మట్టి త్రవ్వకాలు కొనసాగితే, వెంటనే ఆ పనులను ఆపివేయడమే కాకుండా సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో ఈ చర్యలు కొనసాగుతాయని సబంధిత శాఖ అధికారులు తెలిపారు. జిల్లా స్థాయిలో సమన్వయ బృందం సిద్ధంఅక్రమ మట్టి త్రవ్వకాలను నిరోధించేందుకు ప్రత్యేక జిల్లా సమన్వయ బృందం ఏర్పాటవుతోందని సమాచారం. ఈ బృందం తహసీల్దార్, మైనింగ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ స్థాయిలో పని చేస్తుంది. గ్రామ స్థాయిలో విల్లేజ్ రెవెన్యూ అధికారులు, పోలీస్ బీట్ కానిస్టేబుళ్లు కూడా ఈ బృందానికి సమాచారం అందించనున్నారు. అక్రమంగా మట్టి తవ్వడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది, వ్యవసాయ భూములు నాశనం అవుతాయి, స్థానిక రహదారులు దెబ్బతింటాయి అని అధికారులు గుర్తుచేశారు. అందుకే ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వారు మళ్ళీ స్పష్టం చేశారు. ప్రజల సహకారం అవసరంప్రజలు కూడా అధికారులతో సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనుమతి లేకుండా మట్టి తవ్వుతున్న వారిని గమనించినపుడు వెంటనే రెవెన్యూ లేదా పోలీస్ శాఖలకు సమాచారం అందించాలని కోరారు. ఇది మన పర్యావరణానికి సంబంధించిన విషయం. ప్రభుత్వ అనుమతులు పొందిన వారు మాత్రమే మట్టి త్రవ్వకాలు చేపట్టాలి. లేకపోతే ప్రకారం కఠిన చర్యలు తప్పవు అని అధికారులు తేల్చిచెప్పారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత: రూరల్ ఎస్ ఐ రాముడు



నారాయణపేట్ జిల్లా / :రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అశోక్, సంతోష్ అనే ఇద్దరు వ్యక్తులు పిలిగుండు తండా నుండి లింగంపల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే లింగం పల్లి శివారులో 2 ట్రాక్టర్ లను పట్టుకోవడం జరిగింది అని, అలాగే బొమ్మన్ పాడు నుండి కోటకొండ కు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ఒక ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నారాయణపేట రూరల్ ఎస్సై రాముడు తెలిపారు. నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పర్మిషన్ లేకుండా ఆక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతాధని ఎస్ఐ హెచ్చరించారు.

## తన్నీరు సత్యనారాయణ కి ఘన నివాళులు.. మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



మరిపెడ : సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే,మంత్రి తన్నీరు హరీష్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్డి నాయక్ గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మరియు డోర్నకల్ నియోజకవర్గ టిఆర్ఎస్ అర్పించారు నాయకులు నివాళులు

## అధిక బరువుతో అవస్థలు పడుతున్నారా.. అయితే ఈ పండ్లను రోజూ తినండి, ఎంతో మేలు జరుగుతుంది



ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.అధిక బరువు తగ్గేందుకు గాను బెర్రీ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సైతం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అని అంటుంటారు. ఆ ప్రకారమే రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే శరీరంలోని కొవ్వును కరిగించుకుని అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేలా చేయడంలో యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును నియంత్రణలో ఉంచుతుంది.గ్రేప్ ఫ్రూట్, పుచ్చకాయలు..అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి గ్రేప్ ఫ్రూట్ కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే బరువు తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

## రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే.. ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు. రోజూ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. దీంతో వారికి చక్కని వ్యాయామం జరిగేది. దీని వల్ల వారు ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా శారీరక దారుఢ్యం ఉండేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే అన్ని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం వ్యాయామం లేదా శారీరక శ్రమ లేకపోవడమే అని చెప్పవచ్చు. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే మనకు అనేక రకాల వ్యాయామాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా మంది తమకు సౌకర్యవంతంగా ఉండే వ్యాయామాలను చేస్తుంటారు. ఇక అలాంటి వ్యాయామాల్లో స్కిప్పింగ్ కూడా ఒకటి. దీన్నే రోప్ జంపింగ్ లేదా స్కిప్పింగ్ రోప్స్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాయామాన్ని చాలా మంది చేస్తుంటారు. అయితే దీన్ని రోజూ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

# సమిష్టి పోరుకు బీసీలు సిద్ధం కావాలి

- 9వ షెడ్యూలే రిజర్వేషన్లకు పరిష్కారం



తొర్రూరు :రిజర్వేషన్ల సాధనకు బీసీలు సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాలని బీసీ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతు.స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా-ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకు బీసీలు సమిష్టిపోరుకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చడమే అసలు పరిష్కారం అని తెలిపారు.రాజ్యాంగంలో ఉన్న హక్కులు బీసీలకు దక్కడంలేదని, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రూ. 20వేల కోట్లు ప్రకటించిందని, రూ.9200 కోట్లు కేటాయించి కేవలం రూ.2068 కోట్లు మాత్రమే వెచ్చించిందని తెలిపారు.కామారెడ్డి డిక్లరేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాటం ఆగబోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కొత్తూరు రమేష్, కొండ్ల యాకయ్య, దేవరకొండ శ్రీనివాస్, కొదునూరు సధాకర్, అల్లా బాబు, పుప్పాల మధు, పులిపాటి సోమలింగం, బుర్రి సత్యం, సాదు రాములు, బండారి కొం దయ్య, బాషబోయిన పూర్ణచందర్, దొనుక ఐలయ్య, దొనికెన కుమారస్వామి, కస్తూరి పులేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయాలి




తొర్రూరు :అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు కోరారు.సోమవారం డివిజన్ కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాటోతు బిక్షం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సాయిలు మాట్లాడు తూ.ఈనెల 9 వరకు దేశవ్యాప్తంగా అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పీడిత, తాడిత ప్రజల కోసం అమరత్వం చెందడం మహోన్నతమైనదనీ, పీడిత ప్రజల విముక్తి కోసం, సమాజ మార్పు కోసం పోరాడి అమరులైన వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారని ఆయన కొనియాడారు.భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం జరిగిన భారత విప్లవోద్యమంలో అనేకమంది అగ్రశ్రేణి నాయకుల ఎందరో అమరవీరులు తమ రక్తాన్ని ధారపోశారన్నారు. వారు చూపిన బాటలో, వారు అందించిన ఎర్రజెండాను సమున్నతంగా ఎత్తిపట్టి దోపిడీ, పీడనలు లేని సమసమాజాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు.నక్సల్బరి వసంత మేఘ గర్జన, మార్క్సిజం-లెనినిజం ముసుగు తగిలించుకున్న రివిజనిజం, నయా రివిజనిజం నడ్డి విరగొట్టి భారతదేశంలో సాయుధ పోరాట పంథాను మరోసారి ఎజెండా మీదకు తెచ్చిందన్నారు. దున్నేవానికే భూమి నినాదం కలిగిన వ్యవసాయక విప్లవపంథాను ముందుకు తెచ్చిందన్నారు. భారత ప్రజల భూమి, భుక్తి, విముక్తికి నూతన ప్రజాస్వామిక విప్లవమే శరణ్యమని ఎలుగెత్తి చాటిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడిపెద్ది మహేష్, కుర్ర వెంకటేశ్వర్లు, మాలోతు సాయన్న, జెరిపోతుల రవి, ధారావత్ రాజు, దుండి ఉప్పలయ్య, బోనగిరి కాశి, బారా వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ మునుగోడు తరహాలోనే ఇప్పుడు జూబ్లీహిల్స్ పోరు కొనసాగుతుంది

- బిజెపి ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్ తోలుపునూరి రమేష్ గౌడ్
- ప్రతి బిజెపి కార్యకర్త పార్టీకి ఒక బలం



హైదరాబాద్ :గతంలో టీఆర్ఎస్ ప్రజలను మోసం చేసిన తీరును ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మరింత దారుణంగా కొనసాగిస్తోంది అని బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్ తోలుపునూరి రమేష్ గౌడ్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రి వరకు బల్లగుద్దుకుంటూ జూబ్లీహిల్స్ మీద దండయాత్ర చేస్తున్నారు! ఓటమి భయంతో ఎంత దిగజారినా దిగి వస్తున్నారు. మైనారిటీ ఓటు కోసం ఇప్పుడు ఎక్కడో ఉన్న అజరుద్దీన్‌కి మంత్రి పదవి ఇచ్చి, ఓట్ల కోసం ఏంత దారుణం ఆయన అన్నారు

మంత్రి పదవుల కోసం, ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు ఎంత దిగజారిపోయారో జూబ్లీహిల్స్‌లోనే కనబడుతోంది. మైనారిటీ ఓటు కోసం అజరుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం దానికి నిదర్శనం అని ఆయన మండిపడ్డారు. ప్రజలారా గమనించండి ు ఎన్నికల ముందు ప్రేమ, ఎన్నికల తరువాత విస్మరణ అజరుద్దీన్ మీద నిజంగా అభిమానముంటే ఎన్నికల తరువాత కూడా అదే పదవిని ఇచ్చేవారు. ఇవాళ ఒక్క సీట్ కోసం రాజకీయ నాటకాలు జరుగుతున్నాయి. టీఆర్ఎస్ చేసిన అబద్ధాలు, మోసాలు ప్రజలు చూశారు.

ఇప్పుడు అదే దారిలో కాంగ్రెస్ నడుస్తుంది. ఈ రెండు పార్టీలు రెండు ముఖాలున్న ఒకే నాణెం లాంటివి. ప్రజల విశ్వాసాన్ని దోచుకోవడమే వీరి రాజకీయం.హిందువులు "జై శ్రీరామ్"


అంటే అసహనం చూపే వీళ్లు ఓట్ల కోసం మాత్రం మైనారిటీలకు తిరుగుతున్నారు. ఇది వంచన రాజకీయమా కాదా అని ప్రజలే నిర్ణయించాలి. ప్రజలారా కళ్లు తెరవండి ఇక మోసపోవద్దు

తెలంగాణ అభివృద్ధి, హిందుత్వం,

ప్రజా గౌరవం ు ఇవన్నీ కేవలం

బీజేపీ చేతనే సాధ్యం.బిజెపికి మాత్రం కార్యకర్తలే పెద్ద బలం కార్యకర్తలే శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు మంత్రులు అని ఆయన వివరించారు


# పులిపిర్లు అధికంగా వచ్చి ఇబ్బంది పడుతున్నారా.. అయితే ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..



మన శరీరంపై పలు భాగాల్లో చాలా మందికి పులిపిర్లు వస్తుంటాయి. పులిపిర్లు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. చర్మం కింద మందంగా ఉండే భాగంలో కొల్లాజెన్, ఫైబర్ పేరుకుపోవడం వల్ల ఇవి ఏర్పడుతాయి. పులిపిర్లు ప్రమాదకరమైనవి కావు. కానీ పులిపిర్లు ఉన్నవారు ఆభరణాలు, దుస్తులను ధరిస్తే అవి పులిపిర్లను తాకితే ఇబ్బందిగా ఉంటుంది. నొప్పి, దురద, మంట కలుగుతాయి. సాధారణంగా చాలా మందికి మెడకు ఏదైనా ఒక వైపు లేదా రెండు వైపులా పులిపిర్లు వస్తాయి. అలాగే చంకలు, వక్షోజాలు, గజ్జలు, కనురెప్పలు, మోచేతులు వంటి భాగాలపై కూడా కొందరికి పులిపిర్లు ఏర్పడుతుంటాయి. పులిపిర్లు అసలు ఎలా వస్తాయన్న విషయంపై ఇప్పటికీ సరైన వివరాలను ఎవరూ వెల్లడించలేదు. కానీ బరువు అధికంగా ఉండడం, థైరాయిడ్, డయాబెటిస్, ఇన్సులిన్ నిరోధకత, హార్మోన్ల సమస్యలు ఉన్నవారికి పులిపిర్లు వచ్చే అవకాశాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ఇక కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల పులిపిర్లను చాలా సులభంగా తొలగించుకోవచ్చు.పులిపిర్లను తొలగించేందుకు టీ ట్రీ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి పులిపిర్లను తొలగిపోయేలా చేస్తాయి. ఈ ఆయిల్‌ను అప్లై చేయడానికి ముందు పులిపిర్లు ఉన్న చోట బాగా కడిగి శుభ్రం చేయాలి. తరువాత ఆయిల్‌ను సున్నితంగా మర్దనా చేయాల్సి ఉంటుంది. దానిపై ఒక కాటన్ బ్యాండేజ్ వేయాలి. రాత్రంతా అలాగే ఉంచి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా కొన్ని రోజులపాటు చేస్తే పులిపిర్లు వాటంతట అవే రాలిపోతాయి. అలాగే యాపిల్ సైడర్ వెనిగర్ లో కాటన్ బాల్‌ను ముంచి దాన్ని పులిపిర్లపై ఉంచి కట్టు కట్టుకోవాలి. రోజుకు 3 నుంచి 4 సార్లు ఇలా చేయాల్సి ఉంటుంది. దీని వల్ల కూడా పులిపిర్లను తొలగించుకోవచ్చు. యాపిల్ సైడర్ వెనిగర్ యాసిడ్ స్వభావాన్ని కలిగి ఉంటుంది. కనుక పులిపిర్లను సులభంగా తొలగిస్తుంది.అరటి పండు తొక్క..పులిపిర్లు పోయేందుకు గాను అరటి పండ్ల తొక్కలను సైతం ఉపయోగించవచ్చు. అరటి పండు తొక్క లోపలి భాగంలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉంటాయి. అందువల్ల దాన్ని రాస్తుంటే పులిపిర్లు రాలిపోతాయి. అరటి పండు తొక్కను తీసుకుని దాన్ని పులిపిర్లపై వేసి కట్టులా కూడా కట్టుకోవచ్చు. దానిపై అవసరం అయితే పట్టీ లేదా బ్యాండేజ్ వంటివి వేయాలి. రాత్రంతా అలాగే ఉంచి మరుసటి ఉదయం తీసేయాలి. ఇలా వారం రోజుల పాటు చేస్తే కచ్చితంగా ఫలితం ఉంటుంది. పులిపిర్లు రాలిపోతాయి. అలాగే విటమిన్ ఇ కూడా ఇందుకు అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో లభించే విటమిన్ ఇ క్యాప్సూల్స్‌ను తెచ్చి లోపలి ద్రవాన్ని పులిపిర్లపై రాయాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజులకు సమస్య తగ్గిపోతుంది.వెల్లుల్లి రెబ్బలు..రెండు లేదా మూడు వెల్లుల్లి రెబ్బలను తీసుకుని దంచి మెత్తని పేస్ట్‌లా చేయాలి.

# జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు దూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాత్మకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్‌ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్‌ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి..



మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఅ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్‌ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నడదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్‌ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు.

# కాశీబుగ్గ ఘటనలో బాధ్యులు ఎవరు


- ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉంది
- ముందే పోలీసులు ఎందుకు రాలేదు
- ప్రజల్లో ఇప్పుడు ఇదే చర్చ



**శ్రీకాకుళం,నవంబర్3:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఘటనలో నేరం నిర్వాహకు లపై తోసేసి చేతులు దులుపుకున్న యంత్రాంగం తీరు సరికాదు. సాధారణంగా జన సమూహాలు పోగయ్యేచోట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుంది. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ చర్యలకి ఎన్నోసార్లు ఎంతోమంది ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఆలయాల్లో జరిగే విశేష క్రతువులప్పుడు పాలకుల ఆదేశాలతో అధికారులు తమ సిబ్బందిని సమాయత్తం చేయడం కనిపిస్తుంది. కనీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. అది ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఆలయం. కార్యక్రమం గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. కాబట్టే ఈ ప్రమాదం జరిగిందని చేతులు దులుపుకోవడం ప్రజా సంరక్షణ పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. తిరుపతి ఘటన మరువక ముందే తాజాగా శ్రీకాకుళం లోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దారుణం జరిగింది. మృతులంతా మహిళలు, పిల్లలు, వృద్ధులు. నిర్వాహకుల అలసత్వం, ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 2 ఎకరాల సొంత భూమిలో హరిముకుంద్ పండా ఈ ఆలయాన్ని ప్రారంభించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఏడాది మే నుండే ఇక్కడ దర్శనాలు మొదలయ్యాయి. ఇంత తక్కువ సమయంలోనే ఆలయానికి ఇంత జనం పోటెత్తడానికి కారణమేంటి 2 నుండి 3 వేల లోపు భక్తులకి మాత్రమే అవకాశమున్న ఆలయానికి 15 వేలకి మించి జనాలు ఎలా వచ్చారన్నది ముఖ్యం. శనివారం కార్తీక ఏకదాశి పర్వదినాన వేంకటేశ్వరున్ని దర్శించుకుంటే మీకు' అంటూ సోషల్‌మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఆలయ నిర్మాణం గురించి గతంలో అనేకసార్లు విశేషంగా ప్రస్తావించారు. దీంతో స్వల్ప కాలంలోనే ఈ ఆలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. ఇప్పుడు 'పవిత్ర దినం' అన్న ముద్ర అదనంగా తోడైంది. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు, పిల్లలు, వృద్ధులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇంత విస్తృతంగా ప్రచారం చేసిన ఆలయ నిర్వాహకులు అందుకు తగిన స్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రైవేటు వాలంటీర్లతో రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. చివరకు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో తొక్కిసలాట జరిగి 9మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం దానంతట అదే వచ్చిపడింది కాదు. నిర్వాహకులు, యంత్రాంగ లోపం ప్రధానంగా కనిపిస్తున్నాయి. వేకువజాము నుండే భక్తుల తాకిడి ఎక్కువైంది. అప్పటివరకు సందడిసందడిగా ఉన్న ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా సంభవించిన అనుకోని ప్రమాదంతో భీకర ఆర్తనాదాలు చుట్టుముట్టాయి. ఏడుపులు, పెడబొబ్బలతో జనాలు పరుగులు పెట్టారు. అయినవారి ఆచూకి కానరాక, ఊపిరాడని ఆ గుంపులోనే తమవాళ్లని వెతుక్కున్నారు చాలామంది. ఏం జరిగిందో అర్థంకాని అయోమయంలో అరుస్తూ, ఏడుస్తూ బయటికి పరుగెత్తారు అనేకమంది. పూలసజ్జలు, ఆరతిపళ్లేలు, పూజాద్రవ్యాలు ఎక్కడపడితే అక్కడ చిందరవందరంగా పడిఉన్నాయి. రెప్పపాటు కాలంలో అంతా అయిపోయింది. అభంశుభం తెలియని అమాయకులు, పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికి ఎవరు సమాధానం చెబుతారన్నది కావాలి.

# బార్క్ నకిలీ శాస్త్రవేత్తపై లోతైన విచారణ

- కీలక అంశాలు రాబట్టిన అధికారులు
- సమాచారాన్ని చేరవేసి బాగా సంపాదించిన దుడగుడు



**న్యూఢిల్లీ,నవంబర్3:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తిస్తున్న బార్క్ నకిలీ శాస్త్రవేత్త కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బార్క్ శాస్త్రవేత్తనని చెప్పుకుంటున్న నిందితుడు అక్తర్ కుతుబుద్దీన్ హుస్సైన్‌ను ఇటీవల ముంబై పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుడిది ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ అని పోలీసులు గుర్తించారు. అతడి సోదరుడు అదిల్‌ను ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. హుస్సైన్ సోదరులకు 1995 నుంచే అనుమానాస్పద రీతిలో వివిధ మార్గాల్లో నిధులు అందాయని ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. మొదట్లో లక్షల్లో చెల్లింపులు జరిగాయని, ఆ తరువాత ఇవి కోట్లకు చేరుకున్నాయని కూడా గుర్తించారు. భారత న్యూక్లియర్ వ్యవస్థలకు సంబంధించి సీక్రెట్ సమాచారం చేర వేసినందుకు నిందితులు ఈ డబ్బులు పుచ్చుకున్నట్టు అనుమానిస్తున్నారు. అక్తర్‌కు చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు అకౌంట్‌లో అనేక అనుమానాస్పద లావాదేవీలు బయటపడ్డాయి. తానో సైంటిస్టు అని చెప్పుకున్నందుకు అతడిని 2004 దుబాయ్‌ను బహిష్కరించినట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఝార్ఖండ్‌లో తనకు తెలిసిన వారి ద్వారా ఆ సోదరులు పలు ఫేక్ ఐడీలను కూడా సమకూర్చుకున్నట్టు తెలిసింది. తమ పేరిట ఉన్న పలు బ్యాంకు అకౌంట్లను కూడా వారు క్లోజ్ చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఇద్దరికీ ఐఎస్ఐతో లింకు ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులిద్దరూ పాకిస్థాన్‌కు వెళ్లివచ్చినట్టు కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తన ఐడీలు మార్చుకుంటూ అక్తర్ సీక్రెట్ జీవితాన్ని గడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీటి సాయంతోనే విదేశీ పర్యటనలు చేశాడని అనుమానిస్తున్నారు. అరెస్టు సమయంలో అతడి నుంచి స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్స్‌తో పాటు పాత బ్యాంకు అకౌంట్‌ల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

# చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే

## తైవాన్‌పై దాడి చేస్తే పరిణామాలు తీవ్రం

## హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు



**వాషింగ్టన్,నవంబర్3:** ఇటీవలే దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఆరేళ్ల తర్వాత ఇద్దరూ కలిశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. గొప్ప నాయకుడు అంటూ కొనియాడారు. సమావేశం తర్వాత 10 శాతం సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటించారు. కానీ ఇంతలోనే ఏమైందో.. ఏమో తెలియదు గానీ.. తాజాగా చైనాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనుకుంటున్న సమయంలో హెచ్చరికలు జారీ చేశారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు ఆ దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఆదివారం సీబీఎస్ న్యూస్‌తో '60 మినిట్స్' ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా తైవాన్‌పై చైనా దాడి చేస్తే అమెరికా సైన్యం పాల్గొంటుందా.. అని ప్రశ్న ఎదురైంది. 'ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయాలు తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు. అని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం దక్షిణ కొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధి ంచిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. కానీ ఇంతలోనే ట్రంప్ స్వరం మారింది. కొద్దిరోజులకే ఏం జరిగిందో.. ఏంటో తెలియని పరిస్థితి.

# ప్రమాణాల్లేని నేటి విమర్శ





కవి లేదా రచయిత తీసుకున్న వస్తువు అందరిచేత ఆమోదం పొందాలని భావించి రచనకు పూనుకుంటాడు. ఎక్కువమంది పాఠకులు దాన్ని ఆమోదించినప్పుడు ఆ రచన విలువ పెరుగుతుంది. ఆ విలువను ఖరారు చేయగలిగిన వాడు విమర్శకుడు. విమర్శకుడు ఒక రచనను అంచనా వేయడంలో సాహిత్య విలువలను, సామాజిక విలువలను దృష్టిలో ఉంచుకోవాలి. ఒక రచనను విమర్శ చేసే సందర్భంలో విమర్శకుడు ఏ ప్రలోభాలకు లొంగని న్యాయమూర్తి పాత్ర పోషించాలి. రచనని ఆకాశానికి ఎత్తేస్తూ వ్యాసం రాయడం విమర్శ కాదు. రచనను పాతాళానికి తోసేస్తూ మాట్లాడటమూ విమర్శ కాదు. ప్రతి రచనా ప్రభావవంతంగా ఉండాలని రచయితలు ఆశిస్తారు. కొన్ని సందర్భాల్లో రచన ప్రభావంతంగా లేనప్పుడు, రచయిత ఉన్నతిని కోరుకునే విధంగా విమర్శకుడి భాష ఉండాలి. గత పదిహేను సంవత్సరాలుగా తెలుగు విమర్శను పరిశీలించినప్పుడు సరికొత్త సిద్ధాంతాల ప్రకటనలు ఏమీ లేవని అర్థమవుతుంది. కేవలం మార్క్సిస్టు విమర్శ, ద్రవాధునికత, పోస్ట్ మోడర్నిజం ప్రాతిపదిక మీదగా మాత్రమే చాలామంది విమర్శకులు వ్యాసాలు రాస్తున్నారు. ఆ వస్తున్న వ్యాసాల్లోనూ సారం తక్కువ. ఈ కాలపు సాహిత్య విమర్శలో కేవలం విశ్లేషణ మాత్రమే మనం చూస్తున్నాం. మరి కొంత మంది కేవలం లోపాలు చెప్పడం మాత్రం విమర్శ అనే భ్రమలో ఉన్నారు. ఏదైనా ఒక విమర్శను చేసినప్పుడు అందులో విమర్శకుడు తన పరికరాలు ఏమిటో, నిరూపణలు ఏమిటో చెప్పాలి. సాహిత్య విమర్శలలో వివరణలు ఉండవచ్చు. విశ్లేషణ ఉండవచ్చు. వివేచన ఉంటుంది. సమన్వయం ఉంటుంది. మూల్యాంకనము ఉంటుంది. ఇట్లాంటి లక్షణాలు కలిగిన విమర్శకులు రావాలి. సాహిత్య వికాసంలో విమర్శ ఒక భాగం. ఒక కవిత సంపుటిని లేదా కవిత్వాన్ని విలువ కట్టడానికి ఇవాళ విమర్శకులు కొత్త ప్రమాణాలను రూపొందించినట్లు కనబడదు. కేవలం వస్తువు, భాష, అభివ్యక్తి, శిల్పం ఈ నాలుగు మాటలతో వ్యాసం రాస్తే అది విమర్శ అని సాహిత్య లోకంలో ఇప్పుడు చెలామణిలో ఉంది. గతంలో విమర్శకులు ఒక రచనను అంచనా వేసే క్రమంలో కొన్ని ప్రమాణాలను, సిద్ధాంతాలను పాటించే వారు. కట్టమంచి రామలింగారెడ్డి దగ్గర నుంచి త్రిపురనేని మధుసూదన రావు వరకు విమర్శ పద్ధతిగా సాగింది. ఆ తర్వాత వచ్చిన అనేకమంది విమర్శకులు ఆ పునాదిగా మాట్లాడారు కానీ కొత్త సిద్ధాంతాలను ప్రకటించడం లేదా సరికొత్త పరికరాలను అన్వేషించడం చేయలేదు.


# నిజాయితీకి కేరాఫ్ అడ్రస్ సూర్యాపేట పోలీస్

- దొరికిన డబ్బు బాధితునికి అందజేత.
- దొరికిన నగదు రూ.1.50 లక్షలు బాధితునికి అందజేసిన స్పెషల్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ లింగయ్య.



**సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలో ఈరోజు బంగారం షాపు ఓపెనింగ్ సందర్భంగా ప్రజలు ఎక్కువగా వస్తారనే ఉద్దేశ్యంతో స్పెషల్ పార్టీ సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా అక్కడకి వచ్చిన ఒక వ్యక్తి నగదు రూ.1,50,000/- పోగొట్టుకోగా అవి అక్కడ విధుల్లో ఉన్న సూర్యాపేట జిల్లా స్పెషల్ పార్టీ అర్మడ్ హెడ్ కానిస్టేబుల్ లింగయ్య కు దొరికినవి.. దొరికిన నగదును సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది సాయంతో బాధితునికి అందజేయడం జరిగినది. బాధితుడు మోతే మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగినది. నిజాయితీ చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ లింగయ్య ను పోలీసు అధికారులు, పౌరులు అభినందించారు.

# తప్పు ఎవరు చేసినా తప్పే : మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత్ రెడ్డి




**సూర్యాపేట :** పట్టణంలో గాంధీ విగ్రహం సెంటర్లో సోమవారం సంతోషి మనీ ముఖర జువెలరీ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది, దుకాణ యాజమాని ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు, ప్రారంభోత్సవ నిర్వహణ కార్యక్రమంలో కొన్ని విషయాలు మర్చిపోయారు, ఇరుగుపొరుగు దుకాణదారుల మనో భావాలను తుంగలో తొక్కారు, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి స్పందిస్తూ షాపు ప్రాంగణాలు ప్లాస్టిక్ కాగితాలు వాడకం నిషేధం కాగితాల మయం అవ్వడంతో ఎవరికైనా ఒకే న్యాయమని యజమాని తెడ్ల కిషోర్ కు ఫస్ట్ మార్నింగ్ తో పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ మున్సిపల్ అధికారులు చలనం అందించారు, ఎవరైనా ఎంతటి వారైనా మున్సిపల్ నిబంధనలు బేఖాతలు చేస్తే చలన కట్టవలసిందేనని అందరికీ అర్థమయ్యేలా తెలిపారు.

# మెడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు




**సూర్యాపేట పట్టణం** ప్రభుత్వ వైద్య కళాశాలలో సోమవారం రెండు రోజులపాటు నిర్వహించే మెడ్ ఎక్స్- 2025 పేరిట నిర్వహించే ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.విద్యార్థులచే చేసిన స్టాల్స్ విక్షించారు.ఈ స్టాల్స్ లలో సి పి ఆర్ , శరీర బాగాల పని విధానం, దోమల ద్వారా వ్యాపించే రోగాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు.ఎగ్జిబిషన్ ద్వారా ప్రత్యక్ష వర్క్ షాప్ లు, క్లినికల్ ప్రదర్శనలు, వైద్య నిపుణలతో సంభాషణ, అత్యాధునిక ల్యాబ్ లు, మ్యూజియం సందర్శన, వైద్య విద్యార్థి జీవితం పై సీనియర్ వైద్యులు, ప్రొపెసర్లు లాంటి నిపుణుల ప్రసంగం, కెరియర్ గైడెన్స్ కు చెందిన నీట్ కు ఎలా సన్నదం అవ్వాలి, వైద్య విద్య అలాగే కెరియర్ అవకాశలపై మార్గదర్శకత్వం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, ఈ ఎగ్జిబిషన్ లో 8వ తరగతి నుండి ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థులు హాజరై పాల్గొని వాటిపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు.మొదటి రోజు మేడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని 1700 మంది సందర్శించినట్టు రెండవరోజు మంగళవారం ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి యువత తరలిరావాలని కళాశాల ప్రిన్సిపల్ జయలత తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జయలత, హాస్పటల్ సూపర్డెంట్ శ్రవణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, జీమియా, హెచ్ ఓ డి లు బాబురావు, కృష్ణయ్య, గురు రాజ్, శ్రీకాంత్, తరుణీ, గీత, ఈశ్వరమ్మ, రాధిక, యస్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నిర్మాణం శంకుస్థాపనా కార్యక్రమం లో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మన అన్న ఏశ్రీ బొండా ఉమామహేశ్వరరావు









**విజయవాడ 03 నవంబరు**

సీతారాంపురం, చుట్టుగుంట ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ రోడ్డు చివర కాలవ ఒడ్డు, మెయిన్ సైడ్ మురికి కాలవ కృంగి పోయిన కాలవర్ట్ కు ?20 లక్షల రూపాయల వ్యయంతో నూతన నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో లిలిప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మన అన్న ఏశ్రీ బొండా ఉమామహేశ్వరరావు లిలిపాల్గొని కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో లి25 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిని శ్రీమతి మాచర్ల పావనిలి,డివిజన్ పార్టీ అధ్యక్షులు మాచర్ల గోపినాధ్,ప్రధాన కార్యదర్శి ఇనుకుల నాగ సాయిబాబు,డివిజన్ ఇంచార్జి కె వి ఎస్ ఆర్ సుబ్బారావు, విజయ కృష్ణ సూపర్ బజార్ డైరెక్టర్ దొంగర ఆంజనేయులు, సీనియర్ నాయకులు గీద దుర్గరెడ్డి,గుండారపు. నాని,ఉండి.కృష్ణ, యస్ కె. మున్నా,ఈనాది కాళిదాసు,నాయకు లు ఇందురి సాయి,వాసు,కోల్ల రమేష్,బడిత సురేష్,సిరిదీప్ నాయుడు,శ్రీను,శ్యామ్,సాయి టోనీ,డివిజన్ ఎస్ సీ సెల్ అధ్యక్షుడు యలకచర్ల మల్లికార్జునరావు,డివిజన్ బీ సి సెల్ అధ్యక్షుడు ఉట్టి శ్రీనివాస్,డివిజన్ బీ సి సెల్ ప్రధాన కార్యదర్శి కండేపల్లి.గిరీష్, స్థానికలు, కూటమి నాయకులు మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూడూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మొహమ్మద్ అహ్మద్

- చెట్ల కోసం మనుషుల ప్రాణాలు బలిగొంటారా
- రోడ్డు ప్రమాదానికి ముఖ్య కారణం గ్రీన్ ట్రిబ్యునల్ వారే
- రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని ఆదుకోవాలి



**వికారాబాద్ జిల్లా నవంబర్ 4 పరిగి :** వీరికి మర్రిచెట్ల మీద ఫికర్ ఉంది కానీ ప్రజల ప్రాణాలమీద లేదని విమర్శించారు. మర్రి చెట్లను ట్రాన్స్ ప్లాంట్ చేస్తామని ఎంతో సముదాయించినా గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు ఇవ్వలేదు. అందువల్లే మీర్జాపూర్ వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 20 నుండి 24 మంది దాకా చనిపోయారు. ఈ ప్రమాదానికి ముఖ్యకారకులు గ్రీన్ ట్రిబ్యునల్, అదేవిధంగా పాలకుల నిర్లక్ష్యం అంటూ మండిపడ్డారు.. వికారాబాద్ జిల్లా పూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, నిజాంపేట్ మేడిపల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ అహ్మద్, ఈ సందర్భంగా హైమద్ మాట్లాడుతూ... అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు తరచు అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పాలకులు, నిమ్మకు నీరు గాల్చినట్టు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. వాస్తవానికి ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదం కొత్తదేమి కాదు. ఎందుకంటే ఈ రోడ్డు అత్యంత డేంజర్. ఆ జిల్లాలోనే కాదు.. ఏకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారిగా ఇది పేరుపొందింది. ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదాలలో అనేక మంది దుర్మరణం చెందారు. ఎంతో మంది తీవ్రంగా గాయపడ్డారు. జాతీయ రహదారి 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మించాలని ఎప్పటినుంచో ప్రతిపాదన ఉంది . అయితే ఈ రోడ్డుకు రెండు వైపులా కూడా చెట్లు విపరీతంగా ఉన్నాయి. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు ఇవ్వకపోవడం వలన ఈ రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదు. హైదరాబాద్, బీజాపూర్ జాతీయ రహదారి 163(ఇది చేవెళ్ల వికారాబాద్ తాండూరు రూట్) పై గడచిన ఐదు సంవత్సరాల కాలంలో విపరీతమైన రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ రోడ్లు అత్యంత ఇరుకుగా ఉంటాయి. దీనికి తోడు షార్ప్ బెండ్స్ ప్రమాదకరంగా ఉంటాయి. ఈ రోడ్డు మీద ఓవర్ లోడ్ టిప్పర్లు నిత్యం వెళ్తూనే ఉంటాయి. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రతినెల రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. సోమవారం నాటి రోడ్డు ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇక గత ఏడాది డిసెంబర్ 2న ఆలూరు గేటు వద్ద ఓ లారీ కూరగాయల విక్రయిస్తున్న వ్యాపారుల మీదకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు చూస్తుండగానే చనిపోయారు. పదిమంది అత్యంత తీవ్రంగా గాయపడ్డారు. అంతకంటే ముందు రోజు ఇదే ప్రాంతంలో ప్రమాదం జరిగింది. మీర్జాగూడ గేటు దగ్గర ఒక కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారన్నారు.ఇదే ఏడాది ఆగస్టు 26న చేవెళ్ల బస్సు స్టాండ్ దగ్గర సిమెంట్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతురు దుర్మరణం చెందారు. పరిగి, రంగాపూర్ రహదారిలో ఆగి ఉన్న లారీని పెళ్లి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇక సోమవారం జరిగిన ప్రమాదంలో 20 మంది స్పాట్ లోనే చనిపోవడం ఆందోళన కలిగిస్తోంది. 2018 నుంచి ఇప్పటివరకు జరిగిన అనేక ప్రమాదాలలో 200 మంది చనిపోయారు. దాదాపు 600 మంది గాయపడ్డారు. గాయపడిన వారు మొత్తం దివ్యాంగులుగా మారిపోయారు. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టి రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కృషి చేయాలని మొహమ్మద్ అహ్మద్ ప్రభుత్వాన్ని కోరారు.

# షీ టీం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన

- సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి
- విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు
- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు




**వికారాబాద్ జిల్లా నవంబర్ 4 పరిగి:** సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీ టీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, సమక్షంలో వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, పట్ల ప్రయాణికులకు షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లాడుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి.నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాల ప్రభావం**

చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. చిన్న వయస్సులోనే లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, దీనితోబాటు హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి ( సన్నని నాళంలా వ్యాపించే కురుపు) అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు సామాజికంగా విడిగా ఉండడం వంటి పరిస్థితులకు గురౌతారు.బాల్య వివాహాల వలన చాలా మటుకు వారి చదువు ఆగిపోవడం,లేదా అర్ధవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవిం చవలసి వస్తుంది. బాల్య వివాహం లింగ వివక్ష,జబ్బులు, బీదరికమనే క్లిష్టమైన విష వలయంగా నిర్లక్ష్యానికి లోనౌతారు. లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేయడంతోపాటు జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. ఈ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా చేయడంతోపాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి,డ్రగ్స్,గుట్కా లాంటివి వినియోగించకూడదని, చెడు అలవాట్లకు బానిస కావొద్దని వారు సూచించారు. గంజాయి నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములవుతూ గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు,విక్రయాలను గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, షీ టీం కళాబృందం, ఇన్చార్జి అశోక్, సభ్యులు, సావిత్రి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హర్మన్‌ప్రీత్ సేనకు బీసీసీఐ భారీ నజరానా






ముంబై: ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌ను సాధించిన సుదీర్ఘ భారత క్రికెట్ చరిత్రలో సువర్ణధ్యాయం లిఖించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ జట్టు బీసీసీ భారీ నజరానా ప్రకటించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను మట్టికరిపించిన టీమ్‌ఇండియాకు రూ.51 కోట్లు ప్రకటించింది. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.దశాబ్దాలుగా ఊరిస్తున్న ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌ను స్వదేశంలో భారత జట్టు సగర్వంగా ముద్దాడింది. ఆదివారం సుమారు 40వేల మంది అభిమానుల సమక్షంలో నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ.. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో మట్టికరిపించి కొత్త చరిత్ర సృష్టించింది. భారత్ నిర్దేశించిన భారీ ఛేదనలో సౌతాఫ్రికా.. 45.3 ఓవర్లలో 246 పరుగుల వద్దే ఆగిపోయి తొలి కప్పు కలకు దూరమైంది. ఛేదనలో సారథి లారా వోల్వార్డ్ (98 బంతుల్లో 101, 11 ఫోర్లు, 1 సిక్స్) బ్యాక్ టు బ్యాక్ శతకంతో కదం తొక్కినా మిగిలిన బ్యాటర్లు విఫలమవడం ఆ జట్టును దెబ్బతీసింది. బ్యాట్‌తో మెరిసిన దీప్తి.. బంతితోనూ (5/39) కీలక వికెట్లు తీసి సఫారీల నడ్డి విరిచింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు సాధించింది. షెఫాలీ వర్మ (78 బంతుల్లో 87, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) సాధికారిక ఇన్నింగ్స్‌కు తోడు దీప్తి (58 బంతుల్లో 58, 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (58 బంతుల్లో 45, 8 ఫోర్లు) రాణించారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' షెఫాలీకి దక్కగా టోర్నీలో 215 రన్స్, 22 వికెట్లతో సత్తాచాటిన దీప్తి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గా ఎంపికైంది.ప్రైజ్‌మనీ ఎవరికెంతంటే?విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు 44 లక్షల 80 వేల డాలర్లు (రూ.39కోట్ల 80లక్షలు), రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా జట్టుకు 22లక్షల 40వేల డాలర్లు (రూ.19కోట్ల 90లక్షలు) లభించాయి. సెమీఫైనల్‌లో ఓడిపోయిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లకు 11 లక్షల 20 వేల డాలర్ల (రూ.9కోట్ల 94లక్షలు) చొప్పున లభించాయి. ఐదు, ఆరు స్థానాల్లో నిలిచిన శ్రీలంక, న్యూజిలాండ్ జట్లకు 7 లక్షల డాలర్ల (రూ.6కోట్ల 21లక్షలు) చొప్పున ఏడు, ఎనిమిదో స్థానాల్లో నిలిచిన బంగ్లాదేశ్, పాకిస్థాన్ జట్లకు 2 లక్షల 80 వేల డాలర్ల (రూ.2కోట్ల 48లక్షలు) చొప్పున లభిం చాయి. అదేవిధంగా ప్రపంచకప్‌లో ఆడిన ఎనిమిది జట్లకు గ్యారంటీ మనీ కింద 2లక్షల 50వేల డాలర్ల (రూ.2 కోట్ల 22లక్షలు) చొప్పున దక్కాయి. లీగ్ దశలో సాధించిన ఒక్కో విజయానికి ఆయా జట్లకు 34వేల 314డాలర్ల (రూ.30లక్షల 47వేలు) చొప్పున లభించాయి.

# దశాబ్దాల కల సాకారం




భారత మహిళల జట్టు చిరకాల స్వప్నం సాకారమైంది. దశాబ్దాలుగా ఊరిస్తున్న వన్డే ప్రపంచ కప్‌ను ఒడిసిపట్టేసింది. రెండుసార్లు ఫైనల్లో ఎదురైన పరాభవాన్ని దిగమింగిన భారత జట్టు మూడో ప్రయత్నంలో జగజ్జేతగా అవతరించింది. ఉత్కంఠగా సాగిన టైటిల్ పోరులో దక్షిణాఫ్రికాను ఆలౌట్ చేసి.. వన్డే వరల్డ్ కప్‌లో కొత్త ఛాంపియన్‌గా ఆవిర్భవించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆనందానికి అవధుల్లేవు. లెజెండ్ కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ తర్వాత భారత్‌కు వన్డే వరల్డ్ కప్ అందించిన మూడో కెప్టెన్‌గా చరిత్ర లిఖించింది హర్మన్‌ప్రీత్.భారత మహిళల క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వన్డే వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది టీమిండియా. 2005, 2017లో మిథాలీ రాజ్ బృందం చేజారిన ప్రపంచకప్‌ను సొంతగడ్డపై పట్టేసింది హర్మన్‌ప్రీత్ కౌర్. డీవై పాటిల్ మైదానంలో ఓపెనర్ షఫాలీ వర్మ(87 : 2-36), దీప్తి శర్మ(58 : 5-39)లు ఆల్‌రౌండ్ షోతో భారత్ మొట్టమొదటిసారి ఛాంపియన్‌గా అవతరించగా.. తొలిసారి ఫైనల్ చేరిన దక్షిణాఫ్రికా కప్ కల చెదిరింది. బ్యాట్‌తో, బంతితో సఫారీలను దెబ్బతీసిన షఫాలీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది.అమన్‌జోత్ మెరుపు త్రోభారత్ నిర్దేశించిన రికార్డు లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా ఆరంభంలో గొప్పగా ఆడి దీటుగా బదులిచ్చేలా కనిపించింది. ఓపెనర్లు తంజిమ్ బ్రిట్స్(23), లారా వొల్వార్ట్ (101)లు తొలి వికెట్‌కు 51 రన్స్ జోడించారు. అయితే.. అమన్‌జోత్ కౌర్ మెరుపు త్రోతో బ్రిట్స్ రనౌట్ అయింది. ఆ కాసేపటికే అనెకే బాష్‌ను శ్రీచరణి ఎల్బీగా వెనక్కి పంపింది. ఆ తర్వాత సునే లుస్ (25), లారా కీలక భాగస్వామ్యంతో భారత బౌలర్లను విసిగించారు.ఈ జోడీని విడదీసేందుకు బంతిని పార్ట్ టైమ్ స్పిన్నర్ షఫాలీకి అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఫలితం రాబట్టింది. లుస్‌ను రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపిన షఫాలీ.. ఆ తర్వాతి ఓవర్లో డేంజరస్ మరిజానే కాప్(4)ను పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. లెగ్ సైడ్ పడిన బంతిని మరిజానే లెగ్ సైడ్ ఆడాలనుకుంది. కానీ, వికెట్ కీపర్ రీచా సూపర్ క్యాచ్ అందుకోవడంతో సఫారీల నాలుగో వికెట్ పడింది. జఫ్తాను ఔట్ చేసిన దీప్తి ఐదో వికెట్ అందించింది. అయితే.. రాధా యదవ్ వేసిన ఓవర్లో నో బాల్‌కు డెర్క్‌సెన్ (35) రెండు సిక్సర్లు బాదగా.. 13 రన్స్ వచ్చాయి.సగం వికెట్లు పడినా కూడా కెప్టెన్ లారాకు తోడుగా డెర్క్‌సన్ దంచేస్తుండగా సఫారీలకు గెలుపుపై ఆశలు చిగురించాయి. కానీ డెర్క్‌సన్‌ను‌బౌల్డ్ చేసిన దీప్తి.. సెంచరీ బాదిన లారాను వెనక్కి పంపి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పింది. అదే ఊపులో ట్రయాన్(9)ను ఎల్బీగా ఔట్ చేసిన దీప్తి ఐదో వికెట్ ఖాతాలో వేసుకుంది. ఖాక రనౌట్ కాగా .. డేంజరస్ డీక్లెర్క్(18) క్యాచ్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుతంగా అందుకుంది. దాంతో. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ ముగియగా.. మూడోసారి ఫైనల్లో విజేతగా అవతరించింది టీమిండియా.అర్థ శతకాలతో మెరిసిన షఫాలీ, దీప్తివర్షం అంతరాయం కారణంగా గంటన్నర టాస్ ఆలస్యమైన మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ(87), దీప్తి శర్మ(58)లు అర్థ శతకాలతో కదం తొక్కగా ఫైనల్ చరిత్రలోనే రికార్డు పరుగులు చేసింది టీమిండియా. ఓపెనర్లు సెంచరీ భాగస్వామ్యంతో శు భారంభం ఇచ్చినా మిడిలార్డర్ వైఫల్యంతో 300 మార్క్ అందుకోలేకపోయింది. చివరి పది ఓవర్లో 69 రన్స్ మాత్రమే రావడంతో హర్మన్‌ప్రీత్ సేన 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేయగలిగింది.

# భారత్ 'ఏ' గెలుపు మెరిసిన పంత్



బెంగళూరు: కాలిగాయం నుంచి కోలుకున్నాక మళ్లీ బ్యాట్ పట్టిన వికెట్ కీపర్ రిషభ్ పంత్ (90) తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. పంత్‌తో పాటు లోయరార్డర్ బ్యాటర్లు మెరవడంతో దక్షిణాఫ్రికా 'ఏ'తో జరిగిన అనధికారిక టెస్టులో భారత 'ఏ' జట్టు విజయం సాధించింది.రెండో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా నిర్దేశించిన 275 పరుగుల ఛేదనలో భాగంగా నాలుగో రోజు భారత విజయానికి 156 రన్స్ అవసరమవగా.. పంత్‌కు అండగా బదోని (34), అన్షుల్ కంబోజ్ (37లి), తనుష్ కొటియాన్ (23), మానవ్ సుతార్ (20లి) రాణించి జట్టును గెలిపించారు.భారత్ 'ఏ' గెలుపుమెరిసిన పంత్‌బెంగళూరు: కాలిగాయం నుంచి కోలుకున్నాక మళ్లీ బ్యాట్ పట్టిన వికెట్ కీపర్ రిషభ్ పంత్ (90) తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. పంత్‌తో పాటు లోయరార్డర్ బ్యాటర్లు మెరవడంతో దక్షిణాఫ్రికా 'ఏ'తో జరిగిన అనధికారిక టెస్టులో భారత 'ఏ' జట్టు విజయం సాధించింది.రెండో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా నిర్దేశించిన 275 పరుగుల ఛేదనలో భాగంగా నాలుగో రోజు భారత విజయానికి 156 రన్స్ అవసరమవగా.. పంత్‌కు అండగా బదోని (34), అన్షుల్ కంబోజ్ (37లి), తనుష్ కొటియాన్ (23), మానవ్ సుతార్ (20లి) రాణించి జట్టును గెలిపించారు.

# బ్యాంకు లాకర్‌లో ఎంత బంగారం పెట్టొచ్చు



ప్రజలు తరచుగా నగలు నిల్వ చేయడానికి బ్యాంకు లాకర్లను ఉపయోగిస్తారు. ఇంట్లో దొంగతనం జరిగే ప్రమాదం ఉన్నందున, నగలు లాకర్‌లో సురక్షితంగా ఉంటాయని అక్కడ పెడతారు. అవసరమైనప్పుడు మీరు మీ నగలను తీసుకోవచ్చు. లాకర్ వాడుకున్నందుకు బ్యాంకు చిన్న మొత్తంలో రుసుము వసూలు చేస్తుంది. దాని భద్రతకు కూడా బాధ్యత వహిస్తుంది. కాబట్టి బంగారు లాకర్లకు సంబంధించిన నిర్దిష్ట నియమాలు ఏమిటి? మీరు లాకర్‌లో ఎంత బంగారాన్ని ఉంచుకోవచ్చు? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం మీరు ఇంట్లో ఎంత బంగారం ఉంచుకోవచ్చనే దానిపై కొన్ని పరిమితులు ఉన్నాయి. వివాహిత స్త్రీ 500 గ్రాముల వరకు బంగారం ఉంచుకోవచ్చు. పెళ్లికాని స్త్రీలకు ఈ పరిమితి 250 గ్రాములు. పురుషులకు ఈ పరిమితి 100 గ్రాములు మాత్రమే. అంటే వివాహిత జంట ఒకే ఇంట్లో నివసిస్తుంటే వారు 600 గ్రాముల వరకు బంగారం (భర్త 100 గ్రాములు ం భార్య 500 గ్రాములు) ఉంచుకోవచ్చు. పన్ను ఎగవేత, అక్రమ బంగారం నిల్వలను నిరోధించడానికి ఈ నియమాలు రూపొందించారు. ప్రస్తుతం బ్యాంకు లాకర్లలో బంగారాన్ని నిల్వ చేయడానికి ఎటువంటి పరిమితిని నిర్ణయించలేదు, అంటే వినియోగదా రులు లాకర్‌లో తమకు కావలసినంత బంగారాన్ని ఉంచుకోవచ్చు. అయితే లాకర్‌లో నిల్వ చేసిన బంగారం చట్టబద్ధంగా కొనుగోలు చేయబడిందా లేదా అని బ్యాంక్ తనిఖీ చేయవచ్చు. దీని కోసం బిల్లు లేదా కొనుగోలు రుజువు అవసరం. దీనితో పాటు చట్టవిరుద్ధంగా ఏదైనా ఉంచబడిందని అనుమానం ఉంటే తప్ప, మీ లాకర్‌లో ఏముందో బ్యాంక్ విచారించదు.దీపావళి తర్వాత బ్యాంకింగ్ నియమాలు మారాయి. ఇప్పుడు లాకర్ బుక్ చేసుకునేటప్పుడు మీరు బ్యాంకుకు ప్రాధాన్యత జాబితాను అందించాలి. లాకర్ హోల్డర్ మరణించిన తర్వాత లాకర్‌ను తెరిచే హక్కు ఎవరికి ఉంటుందో ఈ పత్రం స్పష్టంగా తెలియజేస్తుంది. కుటుంబం మధ్య వివాదాలు, చట్టపరమైన సమస్యలను నివారించడం ఈ నియమం ఉద్దేశ్యం. గతంలో లాకర్ యజమాని మరణించిన తర్వాత కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు తలెత్తేవి, కానీ ఇప్పుడు జాబితాలో మొదటి వ్యక్తి లాకర్‌కు అర్హులు అవుతారు. అతను లేకపోతే, జాబితాలోని రెండవ పేరుకు అవకాశం ఇవ్వబడుతుంది.

# మళ్లీ పుంజుకుంటున్న బంగారం, వెండి ధరలు



గత రెండు వారాలుగా బంగారం ధరలు భారీగా పడిపోతూ వచ్చాయి. కానీ గత రెండ్రోజులుగా పసిడి మళ్లీ పరుగులు ప్రారంభించింది. దీంతో గత రెండ్రోజుల్లో బంగారం ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. ఆదివారం బంగారం ధరలు కాస్త నికడగానే ఉన్నా.. సోమవారం మాత్రం స్వల్పంగా పెరిగాయి. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 1,23,190 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది. అయితే ఈ ధరలు ఉదయం 10 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఇక బంగారంతో పాటు వెండి కూడా పరుగులు పెడుతుంది. సోమవారం ఉదయం 10 గంటలకు దేశీయ మార్కెట్‌లో కేజీ బంగారం ధర రూ. 1,54,000గా కొనసాగుతోంది.దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లోని బంగారం, వెండి ధరలహైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.విజయవా డలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,320 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,13,030 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,820 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,13,500 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.తెలుగు రాష్ట్రాల్లో వెండి ధరలుఇక వెండి విషయానికొస్తే కిలో వెండి ధర రూ.1,54,000 వద్ద కొనసాగుతోంది.మీరు బంగారం కొనాలనుకుంటే ఇది మంచి సమయే అని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే రాబోయే రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మరో విషయం ఏమిటంటే మీరు బంగారం కొనే ముందు దాని స్వచ్ఛతను చెక్ చేయడం చాలా ముఖ్యం. మీరు బంగారం స్వచ్ఛమైనదా కాదా అనేది దాని హాల్‌మార్క్ నెంబర్‌పై ఆధారపడి ఉం టుంది. 24 క్యారెట్ బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌పై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. దీన్ని బట్టి మీరు బంగారు స్వచ్ఛతను అంచనా వేయచ్చు.

# జస్ట్ రూ.25 వేల పెట్టుబడితో మీ లైఫ్ సెట్ అయ్యే సూపర్ బిజినెస్ ఐడియా




చాలీచాలని జీతంతో ఒకరి కింద ఉద్యోగం చేసే బదులు చిన్నదో పెద్దదో ఏదో ఒక వ్యాపారం చేయాలని చాలా మందికి ఉంటుంది. కానీ పెట్టుబడి లేకనో లేక సరైన బిజినెస్ ఐడియా తట్టకనో ఆగిపోతుంటారు. అలాంటి వారు తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో ప్రారంభించే కొన్ని బిజినెస్‌లు ఉన్నాయి. అతి తక్కువ పెట్టుబడితో మంచి బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసు మ్యూచువల్ ఫండ్‌లు ప్రస్తుతం ప్రజాదరణ పొందిన పెట్టుబడి రూపం. బంగారం, వెండి ధర ఆకాశాన్నంటుతున్నప్పుడు, ప్రతి నెలా ఒక నిర్దిష్ట మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు లక్షాధికారి కావాలనే మీ కలను నెరవేర్చుకోవ చ్చు. ఈ గణితం మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. భవిష్యత్తులో మీరు లక్షాధికారి కావాలనుకుంటే (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడిని పొందవచ్చు. ద్వారా మీరు ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టడం ద్వారా పెద్ద నిధిని సృష్టించవచ్చు.కునే ప్రయత్నం చేద్దాం.. ఏ బిజినెస్ స్టార్ట్ చేయాలన్నా.. ఒక మంచి ప్లానింగ్ స్ట్రాటజీ మార్కెట్ పట్ల అవగాహన అనేది చాలా ముఖ్య మని చెప్పవచ్చు. ముఖ్యంగా ఒక బిజినెస్ మీరు ప్రారం భించినట్లయితే ఆ బిజినెస్ లోని లోతుపాతులన్నీ కూడా మీరు తెలుసు కుని ఉండాలి.ఆ తర్వాతనే మీరు ఆ రంగంలో పై చేయి సాధించవచ్చు. అలాగే ఏ రంగంలో అయితే మీకు అవసరం ఎక్కువగా ఉందో కస్టమర్లకు మీరు ఆ సేవలను అందించినట్లయితే చక్కగా ఆ బిజినెస్ లో రాణించే అవకాశం ఉంటుంది. అలాంటిదే కారు వాషింగ్ బిజినెస్. ఈ మధ్యకాలంలో కారు వాషింగ్ అనేది ప్రతి ఒక్కరు చేయించుకుంటు న్నారు. నిజానికి ఫెస్టివల్ సమయంలో కార్ వాషింగ్ అనేది ఒక పెద్ద తలకాయ నొప్పి అని చెప్పవచ్చు ఎందుకంటే ఫెస్టివల్ సమయంలో పెద్ద ఎత్తున కార్ వాషింగ్ కు డిమాండ్ ఉంటుంది. చాలీచాలని జీతంతో ఉద్యోగం చేసే బదులు, తక్కువ పెట్టుబడితో సొంత వ్యాపారం ప్రారంభించాలని చూస్తున్నారా? ఇంటి వద్దే మొబైల్ కారు వాషింగ్ వ్యాపారం ఒక అద్భుతమైన అవకాశం. తక్కువ ఖర్చుతో ప్రారంభించి, ఫెస్టివల్స్ వంటి సమయాల్లో అధిక డిమాండ్ ఉన్న ఈ వ్యాపారం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు.కార్ వాషింగ్ సెంటర్లలో కార్లలో వాషింగ్ కు చాలా డిమాండ్ ఉంటుంది. రోజుల తరబడి వెయిటింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీన్నే మీరు ఒక మంచి వ్యాపార అవకాశంగా మార్చుకునే వీలు ఉంది.కార్ వాషింగ్ ఎట్ హెూంతో మంచి ఆదాయం పొందవచ్చు. దీని కోసం ప్రత్యేకంగా ఒక షాప్ అవసరం లేదు. కార్ వాషింగ్ ఇంటి వద్ద చేయడానికి మీరు హ్యాండి కార్ వాషర్ పంప్ సెట్ కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ హ్యాండ్ కార్ వాషింగ్ మెషిన్ ధర రూ.25 వేల నుంచి ప్రారంభం అవుతుంది. మీరు ఇంటి వద్దనే కార్ వాషింగ్ చేస్తామని సోషల్ మీడియా ద్వారా కానీ పాంప్లెట్ ల ద్వారా గాని ప్రచారం చేసినట్లయితే, కస్టమర్లు మీకు ఫోన్ చేసి ఇంటికి వినిపించుకొని కారు వాషింగ్ చేయించుకుంటారు. తద్వారా మీరు పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించుకోవచ్చు.

## ‘నా అభిమానులకు అంకితం’ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు రావడంపై అల్లు అర్జున్ ఎమోషనల్



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కీర్తి కిరీటంలో మరో అవార్డు చేరింది. దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 2025లో అల్లు అర్జున్ మోస్ట్ వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. ‘ఇంతటి అద్భుతమైన గౌరవం ఇచ్చిన దాదాసాహెబ్ ఫాల్కే అంతర్జాతీయ చలనచిత్ర అవార్డుల జ్యూరీకి ప్రత్యేక ధన్యవాదాలు. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇతర విభాగాల విజేతలకు నా హృదయపూర్వక అభినందనలు. నిరంతర నాపై ప్రేమాభిమానాలు కురిపిస్తోన్న అభిమానులకు, ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు%ొ% ఈ అవార్డును నా అభిమానులకు వినయంగా అంకితం చేస్తున్నాను’ అని తన ఆనందానికి అక్షర రూపమిచ్చాడు అల్లు అర్జున్. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు బన్నీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ కుమార్ తో ఓ పాన్ వరల్డ్ సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ది గార్డియన్ ఆఫ్ ది గెలాక్సీ తరహాలో సూపర్ హీరో కాన్సెప్ట్ తో హాలీవుడ్ లెవల్లో ఈ సినిమా తెరకెక్కుతోంది. బాలీవుడ్ అందాల తార దీపికా పదుకొనె ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా నటిస్తోంది. సన్ పిక్చర్స్ సంస్థ దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

## చేవెళ్ల ప్రమాదం చైతూ మూవీ అనౌన్స్‌మెంట్ వాయిదా వేస్తూ ప్రకటన






రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రాష్ట్రాన్ని కుదిపేసింది. మీర్జాగూడ వద్ద హైదరా బాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 24 మంది దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో టిప్పర్ డ్రైవ ర్‌తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న 23 మంది ఉన్నారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. తాం దూరు నుంచి తెల్లవారుజామున 4.45 గంటలకు హైదరాబాద్ వైపు బయలుదేరిన ఆర్టీసీ బస్సును, కంకర లోడ్‌తో ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీ అతివేగంగా ఢీకొట్టింది.లారీ వేగం అదుపు తప్పడంతో బస్సు కుడి వైపున చీల్చుకుంటూ వెళ్లింది. దాదాపు 15 20 టన్నుల కంకర బస్సులో పడటంతో కుడివైపు సీట్లలో కూర్చున్న ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఎడమవైపు కూర్చున్న కొందరు ప్రయాణికులు మాత్రం గాయాలతో బయటపడ్డారు. వారిని పోలీసులు జేసీబీల సా యంతో కంకరను తొలగించి బయటకు తీశారు. గాయపడిన వారిని తొ లుత చేవెళ్ల ఆసుపత్రికి తరలించి, పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైద రాబాద్‌లోని నిమ్స్, గాంధీ ఆసుపత్రులకు తరలించారు.ప్రాథమిక దర్యా ప్తులో ఈ ప్రమాదానికి టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంలిలి కారణమని పోలీసులు గుర్తించారు. అతివేగం వల్లే వాహనం నియంత్రణ తప్పిందని అను మానిస్తున్నారు. అయితే ఈ ప్రమాదంపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇక నాగ చైతన్య మూవీ బృందం కూడా చనిపోయిన వారి కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ రోజు మూవీ నుండి విడుదల చేస్తామన్న అప్‌డేట్‌ని వాయిదా వేస్తున్నట్టు తెలియజేశారు. ఈ రోజు విడుదల చేయాల్సిన పోస్టర్ రేపు విడుదల చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ సినిమాను సెన్సేషనల్ హిట్ ‘విరూపాక్ష’ ఫేమ్ డైరెక్టర్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తుండగా, ఈ మూవీత మైథలాజికల్ థ్రిల్లర్ జోనర్‌గా రూపొందనుంది. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## నాకు అలాంటి సినిమాలు అంటే చాలా ఇష్టం




టాలీవుడ్ క్రేజీ బ్యూటీ రాశి ఖన్నా.. ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ బబ్లీ బ్యూటీ. రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది.టాలీవుడ్ క్రేజీ బ్యూటీ రాశి ఖన్నా.. ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ బబ్లీ బ్యూటీ. రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది. తెలుగులో స్టార్ హీరో ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ సినిమాలోనూ నటించింది. టాలీవుడ్ క్రేజీ బ్యూటీ రాశి ఖన్నా.. ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ బబ్లీ బ్యూటీ. రాశీ ఖన్నా తెలుగులో వరుసగా సినిమాలు చేసింది. యంగ్ హీరోలకు జోడీగా నటిస్తూ దూసుకుపోయింది ఈ అమ్మడు. అలాగే తమిళ్ లోనూ ఛాన్స్ లు అందుకుంది. తెలుగులో స్టార్ హీరో ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ సినిమాలోనూ నటించింది. అమ్మడు అంతగా అవకాశాలు రావడం లేదు. దాంతో ఇటీవలే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేసింది. దాంతో ఇప్పుడు బాలీవుడ్ పైనే ఈ చిన్నది ఫోకస్ పెడుతుంది. దాంతో రాశీ ఖన్నా టాలీవుడ్ కు దూరం అవుతుంది అని అంటున్నారు కొందరు అభిమానులు. కానీ ఈ అమ్మడు అవకాశం వస్తే ఏ బాషలోనైనా నటించి మెప్పిస్తాను అంటుంది. కానీ ఈ అమ్మడు అంతగా అవకాశాలు రావడం లేదు. దాంతో ఇటీవలే బాలీవుడ్ లో ఓ వెబ్ సిరీస్ చేసింది. దాంతో ఇప్పుడు బాలీవుడ్ పైనే ఈ చిన్నది ఫోకస్ పెడుతుంది. దాంతో రాశీ ఖన్నా టాలీవుడ్ కు దూరం అవుతుంది అని అంటున్నారు కొందరు అభిమానులు. కానీ ఈ అమ్మడు అవకాశం వస్తే ఏ బాషలోనైనా నటించి మెప్పిస్తాను అంటుందిప్రస్తుతం యంగ్ బ్యూటీస్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. వారికి గట్టిపోటీ ఇచ్చేలా రాశీ ఖన్నా కూడా గ్లామర్ గేట్లు ఎత్తేసి కవ్విస్తుంది. ఈ మధ్య కాలంలో రాశిఖన్నా పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే కుర్రకారుకు నిద్ర పట్టడం లేదు. ఆ రేంజ్ లో అందాలతో అదరగొ డుతుంది ఈ ముద్దుగుమ్మ.ప్రస్తుతం యంగ్ బ్యూటీస్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. వారికి గట్టిపోటీ ఇచ్చేలా రాశీ ఖన్నా కూడా గ్లామర్ గేట్లు ఎత్తేసి కవ్విస్తుంది. ఈ మధ్య కాలంలో రాశిఖన్నా పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే కుర్రకారుకు నిద్ర పట్టడం లేదు. ఆ రేంజ్ లో అందాలతో అదరగొడుతుంది ఈ ముద్దుగుమ్మ.ఇదిలా ఉంటే గతంలో రాశిఖన్నా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. “కమర్షియల్ చిత్రాలు మాత్రమే కంటెంట్ ఉన్న సినిమాల్లోనటించడం తనకు ఇష్టమని చెప్పుకొచ్చింది రాశీ ఖన్నా.‘నాకు కమర్షియల్ సినిమాలంటే చాలా ఇష్టం. కమర్షియల్ సినిమాలంటే వెంటనే ఓకే చెప్పేస్తా.. కానీ అలాంటి చిత్రాలు చేయడానికి ఇంకా చాలా సమయం ఉంది. అలాంటి ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. నేను నటిగా ఎదగాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నా”.ఇదిలా ఉంటే గతంలో రాశిఖన్నా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. “కమర్షియల్ చిత్రాలు మాత్రమే కంటెంట్ ఉన్న సినిమాల్లోనటించడం తనకు ఇష్టమని చెప్పుకొచ్చింది రాశీ ఖన్నా.‘నాకు కమర్షియల్ సినిమాలంటే చాలా ఇష్టం. కమర్షియల్ సినిమాలంటే వెంటనే ఓకే చెప్పేస్తా.. కానీ అలాంటి చిత్రాలు చేయడానికి ఇంకా చాలా సమయం ఉంది. అలాంటి ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. నేను నటిగా ఎదగాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నా”..”మంచి కంటెంట్ ఉన్న సినిమాల్లో అవకాశం వస్తే ఆ సినిమానే మన ఎదుగుదలకు కారణం అవుతుంది. నటిగా నన్ను నేను నిరూపించుకోవడానికి మరో అవకాశం దక్కుతుంది. అలాంటి సినిమాలు ఎక్కువగా చేయాలని కోరుకుంటున్నా. చాలా కాలంగా సౌత్‌లో సినిమాలు చేస్తున్నా.. కానీ అలాంటి చిత్రాలే హిందీలో చేస్తే ఎలాంటి ఎగ్జైయిట్‌మెంట్ ఉండదు అని రాశిఖన్నా చెప్పుకొచ్చింది.”మంచి కంటెంట్ ఉన్న సినిమాల్లో అవకాశం వస్తే ఆ సినిమానే మన ఎదుగుదలకు కారణం అవుతుంది. నటిగా నన్ను నేను నిరూపించుకోవడానికి మరో అవకాశం దక్కుతుంది. అలాంటి సినిమాలు ఎక్కువగా చేయాలని కోరుకుంటున్నా. చాలా కాలంగా సౌత్‌లో సినిమాలు చేస్తున్నా.. కానీ అలాంటి చిత్రాలే హిందీలో చేస్తే ఎలాంటి ఎగ్జైయిట్‌మెంట్ ఉండదు అని రాశిఖన్నా చెప్పుకొచ్చింది.

## నయనతార, త్రిష, రష్మిక ఒక్కో సినిమాకు ఎన్ని కోట్లు తీసుకుంటారో తెలుసా



ప్రస్తుతం భారతీయ సినిమా ప్రపంచంలో దక్షిణాది హీరోయిన్స్ చక్రం తిప్పుతున్నారు. ఇదివరకే జవాన్ చిత్రంతో హిందీలో నయనతార బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అలాగే ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ఫుల్ బిజీగా ఉంది నేషనల్ క్రష్ రష్మిక మందన్నా. మరోవైపు అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న రామాయణ సినిమాతో బీటౌన్ లోకి ఎంట్రీ ఇస్తుంది రష్మిక. ఇదంతా పక్కన పెడితే%ొ% టాలీవుడ్ హీరోయిన్స్ ఒక్కో సినిమాకు ఎంత పారితోషికం తీసుకుంటారో తెలుసుకుందామా. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం పొందుతున్న టాప్ నటీమణులు ఎవరు ? ప్రతి సినిమాకు తీసుకునే రెమ్యునరేషన్ ఎంత అనేది చూద్దాం.ప్రస్తుతం అత్యధిక పారితోషికం తీసుకుంటున్న హీరోయిన్లలో అగ్రస్థానంలో ఉంది నేషనల్ క్రష్ రష్మిక మందన్నా. తమిళం, తెలుగు, హిందీ భాషలలో నటిస్తూ బిజీగా ఉన్న రష్మిక ఒక్కో సినిమాకు రూ.13 కోట్లు తీసుకుంటున్నట్లు సమాచారం. అంతకు ముందు ఒక్కో సినిమాకు రూ.6 కోట్ల వరకు తీసుకునేది.ఆ తర్వాత దాదాపు 20 ఏళ్లకు పైగా అగ్ర హీరోయిన్ గా రాణిస్తున్న హీరోయిన్ త్రిష. ప్రస్తుతం తెలుగు, తమిళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తుంది. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి సరసన విశ్వంభర చిత్రంలో నటిస్తుంది. ఒక్కో సినిమాకు దాదాపు 12 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటుందని టాక్. మొన్నటివరకు ఆమె రూ.10 కోట్లు వసూలు చేసిందట.లేడీ సూపర్ స్టార్ నయనతార ఇప్పుడు దక్షిణాదిలో టాప్ హీరోయిన్. షారుఖ్ ఖాన్ సరసన జవాన్ సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆమె ఒక్కో సినిమాకు దాదాపు రూ. 6 నుండి రూ. 10 కోట్ల వరకు పారితోషికం అందుకుంటుంది.ఇక సమంత మాత్రం ఒక్కో సినిమాకు రూ.5 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు తీసుకుంటుంది. అనారోగ్య సమస్యలతో కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న సమంత.. ఇప్పుడు రీఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మా ఇంటి బంగారం చిత్రంలో నటిస్తుంది.ట్టించిన సీరియల్ బ్యూటీ.. హీటెక్కిస్తోన్న వయ్యారి..బాహుబలి సినిమాతో ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన అనుష్క శెట్టి.. ఒక్కో సినిమాకు దాదాపు రూ. 4 నుండి రూ. 5 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఇటీవలే ఘాటి సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది.రజనీకాంత్ నటించిన కూలీ సినిమాలో నటించిన శ్రుతి హాసన్ మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఒక్కో సినిమాకు 5 నుంచి 6 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటుంది.తన నటన, అందంతో ప్రేక్షకులను ఆకర్షించిన సాయి పల్లవి, కథా ఆధారిత చిత్రాలను ఎంచుకుంటుంది. ఆమె ఒక్కో చిత్రానికి దాదాపు రూ. 5 కోట్లు తీసుకుంటుంది. దాదాపు 20 సంవత్సరాలుగా చిత్ర పరిశ్రమలో ఉన్న తమన్నా ఇప్పుడు హిందీలో స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. ఆమె ఒక్కో చిత్రానికి రూ. 4 నుండి రూ. 5 కోట్లు వసూలు చేస్తుంది.

## జానీ మాస్టర్‌కు వరుసగా సినిమా అవకాశాలు





టాలీవుడ్ స్టార్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ మళ్లీ సినిమాల్లో బిజీ అవుతున్నాడు. స్టార్ హీరోల సినిమాల్లో అతనికి కొరియోగ్రాఫర్ గా వరుసగా అవకాశాలు వస్తున్నాయి. తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో జానీకి ఛాన్సులు వస్తున్నాయి. ఓ లేడీ కొరియోగ్రాఫర్ పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటోన్న జానీ మాస్టర్ ఇలా వరుసగా సినిమా అవకాశాలు రావడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నపాయి. ఈ నేపథ్యంలో గతంలో జానీ మాస్టర్ పై సంచలన ఆరోపణలు చేసిన సింగర్ చిన్మయి ఇప్పుడు మరోసారి అతనిని ఉద్దేశిస్తూ ఒక సంచలన ట్వీట్ పెట్టింది. జానీతో పాటు మరో ప్రముఖ సింగర్ కార్తీక్ పై కూడా తీవ్ర విమర్శలు చేసింది చిన్మయి. ప్రస్తుతం ఈ ట్వీట్ సామాజిక మాధ్యమాల్లో దుమారం రేపుతోంది.కొరి యోగ్రాఫర్ జానీ మాస్టర్, సింగర్ కార్తీక్ లాంటి వాళ్లకు ఛాన్సులు ఇవ్వడం అంటే లైంగిక వేధింపులకు మద్దతు తెలపడమే అవుతుంది. అధికారం, ప్రభావం, డబ్బును దుర్వినియోగం చేసే వారి చేతుల్లో పెట్టవద్దు. మన నమ్మే కర్మ సిద్ధాంతం నిజమైతే.. అది తప్పకుండా వదిలిపెట్టదు’ అని ట్వీట్ లో రాసుకొచ్చింది చిన్మయి. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్ గా మారింది. కొందరు ఆమెకు సపోర్టుగా కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరు మాత్రం జానీ మాస్టర్ పై వచ్చిన ఆరోపణలు ఇంకా రుజువు కాలేదంటూ చిన్మయిని విమర్శిస్తున్నారు.



## తెలుగమ్మాయి థైస్ షో.. అబ్బబ్బా ఏముందిరా బాబు

అందం , అభినయం ఉన్నా కొంతమందికి అదృష్టం కలిసిరాదు. అలాంటివారిలో తెలుగమ్మాయి అనన్య నాగళ్ల ఒకరు. అందానికి అందం, అభినయం ఉన్నా కూడా అమ్మడు ఇంకా స్టార్ హీరోయిన్ గా ఎదిగే క్రమంలోనే ఉంది. మల్లేశం, వకీల్ సాబ్ లాంటి హిట్ సినిమాల్లో నటించినా కూడా అనన్యకు ఆశించిన అవకాశాలు దక్కడం లేదనే చెప్పాలి. అయినా కూడా ఈ చిన్నది ఎక్కడా అధైర్య పడకుండా ప్రయత్నాలు సాగిస్తూనే ఉంది.వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా హీరోయిన్, విలన్, సపోర్టివ్ రోల్ ఏదైనా సరే చేస్తూ మంచి ఛాన్స్ ల కోసం ఎదురుచూస్తుంది. ఇక అభినయం పక్కన పెడితే.. అనన్య అందానికి సోషల్ మీడియాలో సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ముఖ్యంగా ఆమె ఫోటోషూట్స్ కి ఫ్యాన్స్ ఫిదా అవుతూ ఉంటారు అంటే అతిశయోక్తి కాదు. నిత్యం హాట్ హాట్ ఫొటోస్ ను షేర్ చేస్తూ కుర్రకారుకు కునుకు రానివ్వకుండా చేయడంలో ఈ తెలుగమ్మాయి మాస్టర్స్ చేసింది అని చెప్పొచ్చు.తాజాగా అనన్య హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ ను షేక్ చేసిందని చెప్పొచ్చు. రెడ్ కలర్ మినీ టైట్ స్కర్ట్ లో అదరగొట్టేసింది. రెడ్ హాట్ మిర్చిలా అమ్మడు అలా నడుచుకుంటూ వస్తుంటే కుర్రాళ్ళ గుండెలు ఆగిపోవడంవచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా హీరోయిన్, విలన్, సపోర్టివ్ రోల్ ఏదైనా సరే చేస్తూ మంచి ఛాన్స్ ల కోసం ఎదురుచూస్తుంది. ఇక అభినయం పక్కన పెడితే.. అనన్య అందానికి సోషల్ మీడియాలో సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ముఖ్యంగా ఖాయమని కొందరు కామెంట్ చేస్తున్నారు. థైస్ అందాలను ఎరగా వేసి.. చూపు తిప్పుకోనివ్వ కుండా చేసింది. ఇక ఈ ఫోటోలను చూసిన అభిమానులు అబ్బబ్బా ఏముందిరా బాబు.. హాట్ నెస్ కే బ్రాండ్ అంబాసిడర్ లా అంటూ లైక్స్, షేర్స్ తో వైరల్ చేస్తున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com